News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక


Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :287 | ఖమ్మం | ఆదివారం, డిసెంబర్ 1, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- ఏడాదిలో రూ.21 వేల కోట్లతో 25 లక్షల మందికి లబ్ధి
- దేశంలో సాగుకు ఉచిత విద్యుత్తు పేటెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- పాలమూరు ప్రగతికి కేసీఆర్ కుటుంబం మోకాలడ్డు
- మహబూబ్‌నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి 20 లక్షల ఎకరాలకు నీరిస్తా
- ఐదేళ్లలో ఈ ప్రాంతానికి రూ.లక్ష కోట్లు తెస్తా
- 'రైతు పండగ' ముగింపు వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

# రైతు రుణమాఫీతో కొత్త చరిత్ర



వివరాలు 2లో..

**అప్పు చేయకుండానే..**

కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేయకుండానే, కోకాపేటలో భూములు అమ్మకుండానే రైతులకు రుణమాఫీ చేసింది. మేం ఏడాదిలో 50 వేల మందికి ఉద్యోగాలిచ్చాం. కోటిమంది మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. కేసీఆర్ చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పులకు ఏడాదిలో రూ.60 వేల కోట్ల వడ్డీ కట్టాం.
సీఎం రేవంత్‌రెడ్డి



**పారిశ్రామిక వాడకు 1300 ఎకరాలు ఉండొద్దా..**

కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫాంహౌస్ ఉండొచ్చు. కానీ కొడంగల్‌లో యువత ఉద్యోగాలకు 1300 ఎకరాల్లో పారిశ్రామికవాడ ఉండకూడదా? ఇక్కడే పుట్టి, ఇక్కడి మట్టిలోనే కలిసేవాణ్ని. ఈ ప్రాంతంపై నాకంటే ఎక్కువ ప్రేమ ఎవరికీ ఉండదు. ఇక్కడ పారిశ్రామికవాడ తీసుకువచ్చి 25 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది.

**మాదే పేటెంట్...**

ఏడాదిలో 25 లక్షల కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిన గ్యారంటీ పేటెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఈ విషయమై చర్చించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేసీఆర్ సిద్ధంగా ఉన్నారా? ఇద్దరూ వేర్వేరుగా వస్తారా? కలిసి వస్తారా? సీఎం రేవంత్

## ప్రభుత్వ ఉద్యోగమా.. మజాకా

**2013లో ఉద్యోగంలో చేరాడు.. ఇప్పుడు ఆస్తి 100 కోట్ల రూపాయలు..!**

- ఏఈ ఆస్తి రూ.150కోట్లు పైనే ..
- కొలువులో చేరింది 2013వ సంవత్సరంలోనే..
- ఏసీబీ సోదాల్లో దిమ్మ తిరిగే నిజాలు
- ఏకకాలంలో 20 చోట్ల అధికారుల తనిఖీలు
- బంధువుల ఇండ్లలో కొనసాగుతున్న సోదాలు
- బఫర్ జోన్లో నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్లు




హైదరాబాద్: జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేస్తున్న ఓ ఇరిగేషన్ ఆస్తులు రూ. 100 కోట్లకు పైమాటే! ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్టు ఆరోపణలు రావడంతో రంగంలోకి దిగిన ఏసీబీ ఇవాళ ఉదయం నుంచి

వివరాలు 2లో..

## వణికిస్తున్న ఫెయింజల్

- తమిళనాడులో తీరాన్ని తాకిన తుపాను
- మన రాష్ట్రంలోనూ విస్తారంగా వానలు
- రేపు పలు జిల్లాలకు భారీ వర్ష సూచన
- ఆకస్మిక వరదలు రావచ్చనే సమాచారంతో అప్రమత్తమైన అధికారులు



బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెయింజల్ తుపాను శనివారం సాయంత్రం తమిళనాడు తీరాన్ని తాకింది. పుదుచ్చేరి సమీపంలో మహాబలిపురం-కరైకల్ మధ్య తీరం దాటే ప్రక్రియ ప్రారంభమైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. తీరం వెంబడి గరిష్ఠంగా గంటకు 90 కి.మీ. వేగంతో గాలులు వీస్తున్నాయి. పూర్తిగా తీరంపైకి వచ్చాక తీవ్ర వాయుగుండంగా బలహీనపడనుంది. తుపాను ప్రభావంతో శుక్రవారం నుంచే

వివరాలు 2లో..

## జగన్ అమెరికాకు వెళ్లాల్సిందే.. కోర్టుకు హాజరుకావాల్సిందే



- అదానీతో పాటు జగన్ పై విచారణ జరిపించాలన్న గోనె
- తన పేరు లేదని జగన్ చెప్పినా ఉపయోగం లేదని వ్యాఖ్య
- చేసిన తప్పును జగన్ ఒప్పుకోవాల్సిందేనన్న గోనె

వివరాలు 2లో..

## నా గురించి మాట్లాడే అర్హత మంత్రికి లేదు



వివరాలు 2లో..

- ఫుడ్ పాయిజనింగ్ చేశాననడానికి ఆధారాలు ఉంటే కొండా సురేఖ సీబీఐకి ఇవ్వాలి: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు భయం పట్టుకుందన్న ఆర్ఎస్పీ
- మహిళలపై చేసిన వ్యాఖ్యలకు సురేఖపై కేసు పెట్టాలని కోర్టు చెప్పిందని వెల్లడి
- ఆమెకు మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదన్న ఆర్ఎస్పీ

## ఫెంగల్ తుపాను....

**డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ లను సిద్ధం చేయాలన్న సీఎం చంద్రబాబు**

- బంగాళాఖాతంలో ఫెంగల్ తుపాను
- మరి కొన్ని గంటల్లో తీరం చేరే అవకాశం
- తుపానుపై సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష
- జిల్లా కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులకు దిశానిర్దేశం
- ఆకస్మిక వరదలు వస్తాయన్న సమాచారం ఉందని వెల్లడి
- అన్ని స్థాయుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచన

బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఫెంగల్ తుపాను తీరం దిశగా దూసుకువస్తోంది. ఈ తుపాను ప్రభావం దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలపై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో, ఏపీ సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్ష చేపట్టారు. సీఎంవో



వివరాలు 2లో..

## ఇదేంటి పవన్ కల్యాణ్... మీకు అధికారులు సహకరించకపోవడం ఏంటి?



- మొన్న కాకినాడ పోర్టు తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అధికారులు సహకరించలేదని తీవ్ర అసంతృప్తి
- పవన్ కల్యాణ్ పరిస్థితి విచిత్రంగా ఉందన్న అంబటి రాంబాబు
- అధికారంలో ఉన్నది మీరే కదా అంటూ వ్యాఖ్యలు
- అధికారులు సహకరించవద్దని చంద్రబాబు, లోకేశ్ ఏమైనా చెప్పారా అంటూ ప్రశ్న

వివరాలు 2లో..

## మాజీ మంత్రి కేటీఆర్ ప్రధాన అనుచరుడు రామ్మోహన్ అరెస్ట్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రధాన అనుచరుడు, బీఆర్ఎస్ కార్యకర్త బొల్లి రామ్మోహన్ అరెస్ట్ అయ్యాడు. శనివారం (నవంబర్ 30) తెల్లవారుజామున రామ్మోహన్‌ను

వివరాలు 2లో..

# రైతు రుణమాఫీతో కొత్త చరిత్ర

రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ఏడాది వ్యవధిలో రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రూ.21 వేల కోట్లతో 25 లక్షల మందికి రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని తెలిపారు. వరి వేస్తే ఉరి అని అప్పట్లో కేసీఆర్ అంటే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ధాన్యం విక్రయించిన 3 రోజుల్లో రూ.500 బోనస్.. రైతుల ఖాతాల్లోకి కనకవర్షంలా వస్తుంటే.. భారాస నాయకుల గుండెల్లో పిడుగులు పడుతున్నాయన్నారు. 'కాళేశ్వరం' నుంచి చుక్కనీరు ఎత్తిపోయకున్నప్పటికీ.. నాటి ప్రాజెక్టుల నీటితో రికార్డుస్థాయిలో 1.53 కోట్ల టన్నుల ధాన్యం పండిందన్నారు. ఎసైన్డ్ భూములు, కనీస మద్దతు ధర, దేశంలో రైతులకు ఉచిత విద్యుత్తు, రుణమాఫీ అందించడం కాంగ్రెస్ పేటెంట్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో శనివారం రైతుపండగ ముగింపు వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసేందుకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి, యువతకు ఉపాధి కల్పించే పారిశ్రామికవాడల ఏర్పాటుకు మేం తలపెడితే.. కేసీఆర్ కుటుంబం

అడ్డుపడుతోందని సీఎం విమర్శించారు. భారాస నాయకుల ఉచ్చులో పడితే ప్రజల జీవితాలు ఆగమవుతాయని, అమాయక ప్రజలు జైలుపాలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలమూరు ప్రజలు ఎవరో దత్తత తీసుకుంటారని చూడాల్సిన అగత్యం లేదన్నారు. ఏడాదికి రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్లతో సస్యశ్యామలం చేస్తామన్నారు. 20 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని ప్రకటించారు. కొడంగల్‌కు పారిశ్రామికవాడ తీసుకువచ్చి 25 వేల మందికి ఉద్యోగాలిస్తామన్నారు. పాలమూరు కోసం పనిచేయడమే తన బాధ్యతని.. 70 ఏళ్ల తరువాత సీఎంగా జిల్లాకు వచ్చిన అవకాశాన్ని చేజారనీయబోమని చెప్పారు.

### ఈ గడ్డ కష్టాలు, కన్నీళ్లు చూశా

"2023 నవంబరు 30.. తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలు పోలింగ్ బూత్‌లకు చీమలదండులా వచ్చి కాంగ్రెస్ పార్టీకి, సోనియా గాంధీకి అండగా నిలిచారు. నల్లమల అటవీ ప్రాంతంలోని కొండారెడ్డిపల్లి వాసిగా ఈ జిల్లా కష్టాలు, కన్నీళ్లు చూశాను. కన్నబిడ్డలను వదిలేసి ముంబయికి వలసపోయేవారు. అప్పట్లో వనపర్తిలో చదువుకుంటున్న నేను.. మనకోరోజు వస్తుందనుకున్నా. బూర్గుల రామకృష్ణారావు తరువాత..70 ఏళ్లకు పాలమూరు రైతుబిడ్డకు రాష్ట్రానికి నాయకత్వం వహించే అవకాశం వచ్చింది. పార్టీలో నాకన్నా వయసులో పెద్దవారుండగా.. వారంతా పెద్దమనసు చేసుకుని సీఎంగా పనిచేసేందుకు నాకు అవకాశం ఇచ్చారు.

సభా వేదికపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో పొన్నం ప్రభాకర్, సీతక్క, శాంతికుమారి, జూపల్లి, పొంగులేటి, ఉత్తమ్, మహేశ్‌కుమార్‌గౌడ్, తుమ్మల, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, కేశవరావు, కోదండరెడ్డి, వాకిటి శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి

### వరి వేస్తే ఉరి.. అని కేసీఆర్ అన్నారు

భారాస, భాజపా నాయకులు, కేసీఆర్ కుటుంబీకులు ఎలా విమర్శిస్తున్నారో.. మీరంతా చూస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఈ జిల్లాకు ఏం చేశారు. మట్టిని నమ్ముకున్న రైతులకు రుణమాఫీ జరగలేదు. అప్పట్లో కేసీఆర్.. రైతులు వరి వేస్తే ఉరి అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం రూ.1.83 లక్షల కోట్లు వెచ్చించగా.. కాళేశ్వరం కోసం రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేశారు. నాడు పండిన పంటలకు కాళేశ్వరం నీళ్లే కారణమన్నారు. వాటి నుంచి చుక్కనీరు ఎత్తిపోయకున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన జూరాల, శ్రీశైలం, సాగర్, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఎల్లంపల్లి, ఇందిరాసాగర్, సీతారాంసాగర్ ప్రాజెక్టుల ద్వారా ఇచ్చిన నీళ్లకు వరుణుడి కరుణతోడై.. 70 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా ఒక్క పంటలోనే 1.53 కోట్ల టన్నుల ధాన్యం పండించాం.

### ఓఆర్ఆర్ అమ్మి ఇచ్చినది.. మిత్తికే సరిపోయింది

భారాస ప్రభుత్వం తొలివిడతో రూ.లక్షలోపు రుణమాఫీని నాలుగు విడతల్లో చేస్తామంది. కానీ అసలు కన్నా రైతులకు మిత్తి ఎక్కువైంది. 2018లో రుణమాఫీ చేస్తామని రూపాయి ఇవ్వలేదు. కాంగ్రెస్ ఇచ్చిన ఆస్తి అవుటర్ రింగురోడ్డును.. గత పాలకులు అమ్మడం ద్వారా రూ.11 వేల కోట్లు విడుదల చేస్తే, అందులో రూ.8,596 కోట్లు రైతుల వడ్డీలకు పోయాయి. ఈ లెక్కలన్నీ అసెంబ్లీలో తేలుస్తా.. అందుకే కాంగ్రెస్ సర్కారు ఆలోచన చేసి ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసింది.

### కాళ్లలో కట్టెలు పెడుతున్నారు

పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు ఇంకా పడావు ఉన్నాయి. సమైక్యపాలనలో సీఎంలు తెలంగాణకు అన్యాయం చేశారని కేసీఆర్ అన్నారు. కరీంనగర్‌లో ఓడిపోయి పాలమూరుకు వస్తే... ఎంపీగా గెలిపించారు. ఇక్కడి ప్రాజెక్టులను పూర్తిచే యాల్సిన బాధ్యత

ఎందుకు తీసుకోలేదు. నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతలు వద్దు.. మక్తల్‌కు నీళ్లు ఇవ్వొద్దని అంటున్నారు. అప్పట్లో చంద్రబాబు, రోశయ్య, కిరణ్‌కుమార్.. తరువాత కేసీఆర్ పాలమూరును దత్తత తీసుకుంటామన్నారు. ఇక మనకు ఎవరి దయాదాక్షిణ్యాలు అక్కర్లేదు. సీఎం అయ్యాక.. పాలమూరు ప్రాజెక్టులకు సంతకాలు పెడతామన్న వ్యక్తి.. ఇప్పుడు కాళ్లలో కట్టెలు పెడుతున్నారు.

రుణమాఫీలో భాగంగా రైతులకు చెక్కు అందజేస్తున్న రేవంత్‌రెడ్డి. చిత్రంలో జూపల్లి, మధుసూదన్‌రెడ్డి, పొంగులేటి, ఉత్తమ్, మహేశ్‌కుమార్‌గౌడ్, భట్టి, పొన్నం, తుమ్మల, రాజనర్సింహ, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు

### కృష్ణమ్మ పక్కనే ఉన్నా..

పాలమూరు పక్కనే కృష్ణానది పారుతున్నా.. 70 ఏళ్లుగా జిల్లా ప్రజలు కన్నీళ్లతో బతికారు. ఇక్కడ ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామంటే.. ఎలా కడతారని భారాస నాయకులు అడుగుతున్నారు. 70 ఏళ్ల తరువాత జిల్లాకు వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోం. మక్తల్–నారాయణపేట పథకం, కొడంగల్‌కు ఇంజినీరింగ్ కాలేజీ, న్యాయకళాశాల తీసుకువచ్చాం. పాలమూరు–రంగారెడ్డి పనులు పూర్తిచేస్తాం. పాలమూరులో వలస జీవితాలను ఒకే సంతకంతో మార్చుతా. జిల్లాకు ఏటా రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.లక్ష కోట్లు ఇవ్వాలని ప్రభుత్వంలో పెద్దలను కోరుతున్నా.

లగచర్లలో భారాస చిచ్చు

మల్లన్నసాగర్, రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల్లో భారాస నాయకులు రైతులను ముంచలేదా? కొడంగల్‌లో 1300 ఎకరాల భూసేకరణ చేసి పెద్ద కంపెనీలు తీసుకువచ్చే ప్రయత్నం చేశాను. ఈ తెలంగాణలో 2 కోట్ల ఎకరాల భూమి ఉంది. కొడంగల్‌లో 1300 ఎకరాల భూమిలో పారిశ్రామికవాడ నిర్మించాలని చూస్తే, భారాస నాయకులు లగచర్లలో చిచ్చుపెట్టి, అధికారులపై దాడులకు పురిగొల్పారు. వారిపై దాడులు చేయించి లంబాడీలను జైలుకు పంపించారు. వారిని నమ్మి ఉద్యమంలో అమాయక యువకులు కేసుల పాలయ్యారు. నేను సీఎం అయ్యాక కేసులు తీసివేయాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. నాపైనే 182 కేసులు ఉన్నాయి. చట్టం వేరు... సీఎం సీటు వేరు. కొడంగల్‌లో మీ భూములు గుంజుకుని చాపచుట్టి మా ఇంటికి తీసుకుపోతానా? కొడంగల్‌లో ఆడబిడ్డలకు ఉద్యోగాలిచ్చి.. ఉపాధి కల నెరవేర్చాలని అనుకున్నా. కానీ 1300 ఎకరాలు సేకరించకుండా అడ్డుకున్నారు.

### అప్పట్లో దాడులు చేస్తే ప్రాజెక్టులు వచ్చేవా?

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు కడితే పాలమూరు ప్రజలు భూములు కోల్పోయారు. అప్పట్లో రైతులు అధికారులపై దాడులు చేస్తే నాగార్జునసాగర్, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు వచ్చేవా? రైతులు

కోరినంత పరిహారం ఇచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని చూస్తుంటే భారాస నాయకులు అడ్డుకుంటున్నారు. ఒకాయనకు జన్వాడలో, మరొకరికి గజ్వేల్‌లో ఫాంహౌస్‌లు ఉన్నాయి. ఎకరాకు రూ.10 లక్షలు కాదు.. రూ.20 లక్షలు ఇచ్చే శక్తి ఉంది. కోరినంత నష్టపరిహారం ఇస్తా. భారాస నాయకుల ఉచ్చులో పడి జైలుకు వెళ్తే ఆగం అవుతారు. రైతులు పది రూపాయలు ఎక్కువ తీసుకుని పక్కప్రాంతాల్లో భూములు కొనాలి.

### రైతు మల్లారెడ్డి చనిపోతే.. హరీశ్‌కు కన్నీరెందుకు రాలేదు?

మల్లన్నసాగర్ ప్రాజెక్టులు భూములు కోల్పోతున్నామని మల్లారెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకున్నపుడు.. హరీశ్‌రావుకు కన్నీరెందుకు రాలేదు? మీ కపట ప్రేమ పాలమూరు రైతులపై చూపిస్తారా? ఇక్కడి భూమిని సీఎంగా నేను ఎవరికైనా పంచిపెడితే చరిత్ర క్షమించదు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పాలమూరుకు నీళ్లు ఇస్తా. పారిశ్రామికవాడ ఏర్పాటుచేసి

ఉద్యోగాలు కల్పిస్తాం. నేను పుట్టిపెరిగింది నల్లమలలో. పులులు, తోడేళ్లు లాంటి క్రూరమృగాలను చూశా.. మీరెంత? ఈ గడ్డ నుంచి చెబుతున్నా. రైతులను ఆదుకుని, మహిళలు ఆత్మగౌరవంతో బతికేలా చేస్తా. పాలమూరులో బిడ్డలందరికీ రైతులే బ్రాండ్ అంబాసిడర్లు. ప్రభుత్వం చేస్తున్న పనులు, పాలమూరు అభివృద్ధిని నలుదిక్కులా చాటాలి.

### గ్రీన్‌ఛానెల్‌లో నిధులు పారిస్తా...

పాలమూరులో 20 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చేందుకు గ్రీన్‌ఛానెల్‌లో నిధులు పారిస్తా. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ ఈ జిల్లా అల్లుడే. జిల్లా బిడ్డను ఇచ్చినందుకు.. ఆయన ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేయాలి. మల్లు కుటుంబం అంటే.. పాలమూరులో అందరికీ తెలుసు. భట్టివిక్రమార్క ఇక్కడి ప్రజల కోసం ధైర్యంగా రెండు సంతకాలెక్కువ పెట్టాలి. దామోదర్ రాజనర్సింహ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా ఏం అడిగినా ఇస్తారు" అని ముఖ్యమంత్రి తెలిపారు.

# ఇదేంటి పవన్ కల్యాణ్... మీకు అధికారులు సహకరించకపోవడం ఏంటి?

ఇటీవల కాలంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తరచుగా పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిన్న కాకినాడ పోర్టు తనిఖీ సందర్భంగా అధికారుల తీరుపైనా ఆగ్రహం వెలిబుచ్చారు. తాను కాకినాడ పోర్టుకు తనిఖీకి వస్తుంటే, మీరు రావొద్దంటూ కొందరు రాత్రివేళ ఫోన్లు చేశారని పవన్ వెల్లడించారు. మీరు వస్తే 10 వేల మంది జీవితాలు అతలాకుతలం అవుతాయని చెప్పారని వివరించారు. ఇక అక్రమ బియ్యంతో పట్టుబడిన నౌకను పరిశీలిద్దామనుకుంటే, ఆ నౌకలో మీరు పరిశీలించేందుకు, షిప్ లో పైకి ఎక్కేందుకు అనువైన పరిస్థితులు లేవని అధికారులు చెప్పారని... తనను నౌకలోకి తీసుకెళ్లకుండా అక్కడక్కడే తిప్పారని పవన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాను తనిఖీలకు వస్తుంటే జిల్లా ఎస్పీ సెలవుపై వెళ్లిపోవడం అనుమానం కలిగిస్తోందిన అన్నారు. ఈ నేపథ్యంలో... పవన్ వ్యాఖ్యలపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. "అధికారులు మీకు సహకరించడంలేదని నిప్పులు చెరుగుతున్నారు కదా...! మీరు అధికారంలోనే ఉన్నారు కదా...! ఇప్పుడు మాకు అనుమానం వస్తోంది. మీరు వెళితే సహకరించవద్దని అధికారులకు చంద్రబాబు గానీ చెప్పారా? లేక, లోకేశ్ గానీ చెప్పారా?

21 సీట్లలో పోటీ చేస్తే 21 సీట్లలో తన పార్టీని గెలిపించిన వ్యక్తి, 100 పర్సెంట్ స్ట్రయిక్ రేట్ ఉన్న వ్యక్తి... పవన్ కల్యాణ్. అలాంటి వ్యక్తి తనకు అధికారులు సహకరించడంలేదని చెబుతున్నాడు. అధికారులు సహకరించకపోతే మీరు ఏంచేయాలి? మీరు ప్రభుత్వంలో ఉన్నారా, లేక ఇంకా ప్రశ్నించే ధోరణిలో ఉన్నారా? అనేది ఆలోచించుకోవాలి.

మీరు కాకినాడ వెళ్లి సినిమా షూటింగ్ తరహాలో డ్రామా కార్యక్రమం చేశారు తప్ప, పీడీఎస్ బియ్యంను ఆపాలన్న చిత్తశుద్ధితో మీరు వెళ్లలేదు. పీడీఎస్ బియ్యం పంపిణీ కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.11 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాయి. కానీ, మీ ఎమ్మెల్యేలు వాటాలు తీసుకుని ఈ బియ్యం ఎగుమతులు చేస్తున్నారు. మీరు మాత్రం కాకినాడ వెళ్లి అక్కడి ఎస్పీ మీద, అధికారుల మీద కేకలు వేస్తున్నారు. కాకినాడ పోర్టులో రెండు చెక్ పోస్టులు ఉన్నాయి. ఈ రెండు చెక్ పోస్టులు పౌరసరఫరాల శాఖకు చెందినవి. ఆ పౌరసరఫరాల శాఖను మీ పక్కన కూర్చున్న మనోహర్ గారు నిర్వహించడం లేదా? ఆయన మీ పార్టీకి చెందినవారు కాదా? ఈ స్కాం నిజమైతే ముందు పౌరసరఫరాల శాఖ మంత్రి రాజీనామా చేయాలి. ఆ తర్వాత మీరు రాజీనామా చేయాలి. కానీ మీరు బాధ్యతలను విస్మరించి, ఎవరిపైనో విమర్శలు చేస్తున్నారు. ఓడిపోయిన చంద్రశేఖర్ రెడ్డిపై విమర్శలు చేయడం వల్లే ఏమిటి ప్రయోజనం? మీరు ఇప్పుడు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారు. మిమ్మల్ని మీరే విమర్శించుకుంటున్నారు... ఆ ఎస్పీని మీరే విమర్శిస్తారు, పౌరసరఫరాల శాఖను కూడా మీరే విమర్శిస్తారు, ఈ ప్రభుత్వాన్ని మీరే విమర్శిస్తారు... ప్రభుత్వంలో బాధ్యత మాదే అని చెబుతారు కానీ, ఆ బాధ్యతను చేపట్టే స్థితిలో లేరు... ఈ పరిస్థితి చాలా విచిత్రంగా అనిపిస్తోంది. ఈ సందర్భంగా నాకు ఓ సినిమా డైలాగ్ గుర్తుకువస్తోంది. నాకు తిక్కుంది... దానికో లెక్కుంది... కానీ ఇదంతా చూస్తే మీకు లెక్కలేనంత తిక్కుందని నాకు అర్థమవుతోంది" అంటూ పవన్ కల్యాణ్ పై అంబటి రాంబాబు విమర్శనాస్త్రాలు సంధించారు.

# వణికిస్తున్న ఫెయింజల్

- మొదటి పేజీ తరువాయి

తమిళనాడు, రాయలసీమ, దక్షిణకోస్తా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే రెండు రోజులూ భారీ వర్షాలుంటాయని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. ఆది, సోమవారాల్లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్, శ్రీసత్యసాయి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించింది. సోమవారం వరకూ మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది. కృష్ణపట్నం పోర్టుకు ఆరో నంబరు, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, వాడరేవు పోర్టులకు మూడో నంబరు హెచ్చరికలు జారీచేశారు.

తాత్కాలికంగా విమాన సర్వీసులు రద్దు

ఫెయింజల్ ప్రభావంతో విశాఖ విమానాశ్రయం నుంచి తిరుపతి, చెన్నైకి రాకపోకలుసాగించే 2 విమాన సర్వీసులు శనివారం తాత్కాలికంగా రద్దయ్యాయి. విజయవాడ మీదుగా చెన్నై, తిరుపతి, శిర్డీ వెళ్లాల్సినవి, చెన్నై నుంచి ఇక్కడికి చేరుకోవాల్సిన మొత్తం 8 సర్వీసులను తాత్కాలికంగా రద్దుచేస్తున్నట్లు 'ఇండిగో' ప్రకటించింది. హైదరాబాద్, దిల్లీ, బెంగళూరు, విశాఖపట్నం సర్వీసులకు ఇబ్బందుల్లేవని అధికారులు తెలిపారు. తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం ఆప్రాన్ వద్ద వర్షపునీరు చేరింది. శనివారం ఉదయం 10 గంటల నుంచి రావాల్సిన సర్వీసులు రద్దయ్యాయి.

### దక్షిణ కోస్తా, రాయలసీమలో ఎడతెరపిలేని వర్షం

తుపాను ప్రభావంతో శుక్రవారం నుంచి వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి జిల్లాలో తడ దగ్గర ఎన్‌హెచ్‌పై పెద్దఎత్తున వాన నీరు నిలిచింది. ఏర్పేడు, నారాయణవనం, కేవీబీపురం మండలాల పరిధిలో కాజ్‌వేపైకి నీరు చేరడంతో అధికారులు రాకపోకలు ఆపేశారు. శనివారం మధ్యాహ్నం నుంచి పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

తిరుమలలో శనివారం నిరంతరాయంగా వర్షం కురవడంతో తిరుమల నుంచి శ్రీవారి పాదాలు, పాపవినాశనం వెళ్లే మార్గాలను మూసివేశారు.

శనివారం తిరుపతి జిల్లాలోని కేఎం అగ్రహారంలో అత్యధికంగా 13.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో సముద్రతీర మండలాల్లో ఈదురుగాలుల ప్రభావం ఎక్కువగా ఉంది.

కాకినాడ జిల్లాలోని యు.కొత్తపల్లి మండలంలోని ఉప్పాడ తీరంలో అలలు ఎగసిపడడంతో సుబ్బంపేట నుంచి అమినాబాదు శివారు వరకు 6 గ్రామాలపై ప్రభావం పడింది. గతంలో పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లు ప్రస్తుతం కూలిపోయాయి. బాపట్ల జిల్లా పరిధిలోని కృష్ణా పశ్చిమ డెల్టాలో 18 వేల ఎకరాల్లో వరి నేలవాలింది. 3,500 ఎకరాల్లో కోతలు కోసిన వరి పనలు తడిశాయి. తుపాను నేపథ్యంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరణ చేసేందుకు సిద్ధం ఉండాలని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్ అధికారులకు సూచించారు.

### తమిళనాడు అతలాకుతలం

తుపాను తమిళనాడుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తీరప్రాంత జిల్లాల్లో గాలులు బీభత్సం సృష్టించాయి. జిల్లాల్లో రాకపోకలు స్తంభించాయి. చెన్నైలో అత్యంత భారీవర్షాలు కురుస్తున్నాయి. 34 గంటల్లో చాలా ప్రాంతాల్లో 20 సెం.మీ. నుంచి 27 సెం.మీ. మధ్య వర్షపాతం నమోదైంది. నగరవ్యాప్తంగా 134 ప్రాంతాలు నీట మునిగినట్లు అధికారుల అంచనా. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండటం, కుండపోత వర్షాలతో సహాయక చర్యల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. పుదుచ్చేరిలో పర్యాటక ప్రాంతాలనూ మూసేశారు. చెన్నై విమానాశ్రయంలోకి నీరు చేరడంతో శనివారం తాత్కాలికంగా మూసివేశారు. ఇండిగో సంస్థ చెన్నై మీదుగా వెళ్లే తమ విమానాలన్నింటినీ తాత్కాలికంగా రద్దు చేసుకున్నట్లు ప్రకటన చేసింది. వివిధ సంస్థలకు చెందిన మొత్తం 55 విమానాలు తాత్కాలికంగా రద్దయ్యాయి. మరో 12 దారిమళ్లాయి.

చెన్నై ముత్యాలపేటలోని ఏటీఎంలో శనివారం నగదు తీసుకోవడానికి వెళ్లిన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన చందన్(20) విద్యుదాఘాతానికి గురయ్యారు. ఏటీఎం బయట ఉన్న ఇనుప రాడ్డుపై చేతులు పెట్టడంతో షాక్‌తో అక్కడే మృతిచెందాడు. చందన్ మృతదేహం వరద నీటిలో కొట్టుకుపోతుండగా స్థానికులు అధికారులకు తెలిపారు.

## ఫెంగల్ తుపాను....డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ లను సిద్ధం చేయాలన్న సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

అధికారులు, ఏపీ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ (ఏపీఎస్డీఎంఏ), జిల్లా కలెక్టర్లు, రియల్ టైమ్ గవర్నెన్స్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. మరికొన్ని గంటల్లో తుపాను తీరం చేరనుందని, అన్ని స్థాయుల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తుపాను ప్రభావంతో ఆకస్మిక వరదలు సంభవిస్తాయన్న సమాచారం ఉందని, ఆయా జిల్లాల అధికారులు డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం నివారణకు ముందు నుంచే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయ చర్యలు, పునరావాస కార్యక్రమాలకు సమాయత్వం కావాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. తుపాను నేపథ్యంలో, ధాన్యం రైతులు ఆందోళన చెందుతున్నారని, కచ్చితమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలని తెలిపారు. తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ లో అంచనా వేసి, వచ్చిన సమాచారానికి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

## నా గురించి మాట్లాడే అర్హత మంత్రికి లేదు

గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనల వెనుక తన హస్తం ఉందంటూ మంత్రి కొండా సురేఖ ఆరోపణలు చేశారని, ఆధారాలు ఉంటే విచారణ కోసం సీబీఐకి ఇవ్వాలని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేటీఆర్ గురుకుల బాట అనే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. గురుకుల బాట అని తాము కార్యక్రమాన్ని చేపట్టగానే కాంగ్రెస్‌కు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నట్లు కొండా సురేఖ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు కొండా సురేఖను గతంలో తిరస్కరించారని వ్యాఖ్యానించారు. మహిళలపై ఆమె చేసిన వ్యాఖ్యలకు గాను కేసు పెట్టాలని కోర్టు చెప్పిందని గుర్తు చేశారు. ఆమెకు మంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. గతంలో తాను ఐపీఎస్ అధికారిగా పని చేశానని.. తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు కూడా ఇచ్చిందన్నారు. తాను ఏడేళ్ల సర్వీస్‌ను వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తనపై ఆరోపణలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. విచారణకు సిద్ధమని సవాల్ చేశారు.

## జగన్ అమెరికాకు వెళ్లాల్సిందే.. కోర్టుకు హాజరుకావాల్సిందే

ప్రధాని మోదీకి మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు లేఖ రాశారు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో జరిగిన అక్రమాలకు సంబంధించి అదానీతో పాటు గత ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి లేదా సీబీఐ లేదా జేపీసీ ద్వారా విచారణ జరిపించాలని లేఖలో కోరారు.

అదానీ సంస్థతో జగన్ చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని గోనె ప్రకాశ్ రావు డిమాండ్ చేశారు. ఈ అవినీతి అక్రమాలపై విచారించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ఈ అక్రమ ఒప్పందం వల్ల ఏపీ ప్రజలపై రూ. 1.50 లక్షల కోట్ల భారం పడుతుందని అన్నారు. అమెరికాలో నమోదైన కేసులో తన పేరు లేదని జగన్ అంటున్నారని... జగన్ అమెరికాకు వెళ్లాల్సిందేనని, కోర్టుకు హాజరు కావాల్సిందేనని గోనె చెప్పారు. సీబీఐని కూడా అడ్డుకున్న చరిత్ర జగన్ దని విమర్శించారు. తన పేరు లేదని జగన్ చెప్పినా ఉపయోగం లేదని అన్నారు. జగన్ కు రూ. 1,750 కోట్లు వచ్చాయని... చేసిన తప్పును ఒప్పుకోవాల్సిందేనని చెప్పారు. అదానీ పేరు మీద గంగవరం పోర్టు, ఇతర సంస్థలు ఉన్నాయని... వాటిని ఏపీ ప్రభుత్వం రద్దు చేయాలని గోనె ప్రకాశ్ రావు అన్నారు. దేశ పరువును అదానీ తీశారని, రాష్ట్ర పరువును జగన్ తీశారని చెప్పారు.

## ప్రభుత్వ ఉద్యోగమా.. మజాకా 2013లో ఉద్యోగంలో చేరాడు.. ఇప్పుడు ఆస్తి 100 కోట్ల రూపాయలు..!

- మొదటి పేజీ తరువాయి

తనిఖీలు చేపట్టింది. 20 చోట్ల ఏక కాలంతో సోదాలు నిర్వహించగా దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగు చూశాయి. 2013 లో ఉద్యోగం పొందిన ఆయన వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. నీటిపారుదలశాఖలో ఏఈఈగా పనిచేస్తున్న నిఖేశ్ కుమార్ ఇంటిపై ఇవాళ ఉదయం ఏసీబీ రెయిడ్ చేసింది.

ఆయన బంధువులు, స్నేహితుల ఇండ్లలోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు జరిపిన సోదాల్లో భారీగా వ్యవసాయ భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు, కేజీల కొద్ది బంగారం బయట పడినట్టు సమాచారం. అపార్టు మెంట్లు, భవనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు దొరికినట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగానే ఉండొచ్చని అంచనా వేస్తున్నారు అధికారులు. సోదాల అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## మాజీ మంత్రి కేటీఆర్ ప్రధాన అనుచరుడు రామ్మోహన్ అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసైన్డ్ ల్యాండ్‌లో అక్రమంగా క్రషర్ నిర్వహిస్తున్నారని కలెక్టరేట్ కార్యాలయంలోని ఈ– సెక్షన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎమ్మార్వో గుగ్గిళ్ళ వేణు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మార్వో కంప్లైంట్ మేరకు రామ్మోహన్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం బొల్లి రామ్మోహన్‌కు14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కాగా, సిరిసిల్లలో కేటీఆర్ ప్రధాన అనుచరుడుగా ఉన్న రామ్మోహన్.. ట్రాక్టర్ అసోసియేషన్, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఉన్నారు. సిరిసిల్ల పట్టణ బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా కూడా ఆయన కొనసాగుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక, మాఫియా, ల్యాండ్ కబ్జాలు చేస్తూ కోట్ల రూపాయలు దండుకున్నట్లు రామ్మోహన్ పై పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** ధరణి పెండింగ్ దరఖాస్తుల ను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, పీఎం కూసుమ్ పథకం,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అధినం కలెక్టర్ విద్యా చందన తో కలసి ఆర్డీవోలు, తాసిల్దారు లు, జిల్లా అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్ల తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధరణి మాడుల్స్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియర్ చేయాలి అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్ని మండల తహసీల్దార్ల ను ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించుకొని పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా పెండింగ్ దరఖాస్తులు ఏ కారణములు చేత పరిష్కరింపబడలేదో తగిన లిఖితపూర్వక సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు కంప్యూటర్లు, అదనపు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించు కొని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేసుకొని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక యాప్ ద్వారా పరిశీలన చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లాలు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పర్య వేక్షించాల్సిందిగా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ కు సూచించారు. పీఎం కుసుమ్ (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్) పథకం కింద మహిళా సమాఖ్య ద్వారా 1 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ స్థాపనకు జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్ కు ఐదు కిలోమీటర్ల పరిధిలో అనువైన ప్రభుత్వ స్థలమును విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు స్థలం గుర్తింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.

# వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సోదరుని మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు వాల్యా నాయక్లి ఇటీవల మరణించారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురు గడ్డలో ఎమ్మెల్యే స్వగృహంలో డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆయనను కలిసి, ఆయన సోదరుని మృతి పట్ల సంతాపం తెలిపారు. వాల్యా నాయక్ కుమారుడు, జిల్లా సర్పంచ్ సంఘం మాజీ అధ్యక్షులు మాలోత్ బలరాం ను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# భద్ర్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్ట్ బ్యానర్ల కలకలం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టుల పేరుతో బ్యానర్ ఏర్పాటు చేయడం కలకలం రేపింది. చర్ల మండలం పూసుగుప్ప- వద్దిపాడు ప్రధాన రహదారిపై రొట్టెంత వాగు సమీపంలో ఆజాద్ పేరుతో ఈ బ్యానర్లు వెలిశాయి. ఇందులో డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు తలపెట్టిన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పీ ఎల్ జీ ఎ) వారోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను వినియోగంలోకి తేవాలి...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లు గడిచిన రెండేళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయని, తక్షణమే వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన షాపింగ్ కాంప్లెక్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల్లో వారం, పది రోజుల్లో మహిళా సంఘాల తో ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. షాపులను సుందరంగా తీర్చిదిద్ది వాటిని మహిళలకు అప్పగించి వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ను అందుబాటులోకి తేనున్లు చెప్పారు. వివిధ రకాల టిఫిన్స్, స్నాక్స్, భోజనంతో పాటు రుచికరమైన ఆహార పదార్థాలను మహిళా సంఘాలు తయారు చేసుకొని ఇక్కడే వ్యాపారాలు జరుపేలా చూస్తామన్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా లభించేలా కృషి



చేస్తున్నట్లు ఆయన తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ లకు చుట్టూ సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం. విద్యా చందన, మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామి, కౌన్సిలర్ రుక్మాంధర్ బండారి, అధికారులు, స్థానికులు ఉన్నారు..

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.....!

- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గ వీటి సరళ.
- ఐద్వా ఆధ్వర్యంలో మహిళలకు పిక్నిక్ క్లాస్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** మహిళలు కుటుంబ పోషణ తో పాటు ఆర్థికంగా రాజకీయంగా సాంస్కృతిక క్రీడా రంగాలలో కూడా రాణించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గ వీటి సరళ కోరారు. శనివారం ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజు తోటలో నిర్వహించిన మహిళా పిక్నిక్ క్లాస్ కి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిక్షణం తీరిక లేకుండా కుటుంబం కోసం పాకలాడుతున్న మహిళలకు ఎంతో కొంత ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మహిళలకు ప్రత్యేక సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలతో పాటు పిక్నిక్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక మహిళ పనికి గుర్తింపు దక్కకపోగా అణిచివేసే ధోరణి పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మతోన్మాద విధానాలతో మహిళలను వంటింటికే పరిమితం చేయాలని చూస్తున్నారని ఎన్డీఏ విధానాలకు వ్యతిరేకంగా ఐద్వా సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని



స్పష్టం చేశారు. వన భోజనాలంటే కుల భోజనాలు కాకుండా కుల మతాలకు అతీతంగా మహిళలందరూ స్వచ్ఛందంగా ఈ పిక్నిక్ క్లాసులో పాల్గొనటం అభినందనీయ మని భవిష్యత్తులో ఇదే ఐక్యత తో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు పిక్నిక్ క్లాసులో పాల్గొన్న మహిళలు తమ శ్రమను మర్చిపోయి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపామని ఐద్వా కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం .జ్యోతి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి ,పట్టణ అధ్యక్షురాలు సున్నం గంగా ,సీనియర్ సభ్యులు నాదెండ్ల లీలావతి , సక్కుబాయి,జీవన జ్యోతి,ఏజే గౌతమి ,మచ్చా రమాదేవి , ఎం.సుబ్బలక్ష్మి,రాధా ,జి నాగలక్ష్మి, డి నాగలక్ష్మి ,కనక శ్రీ ,పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు..

# టీఎస్ యూటీఎఫ్ ధర్మసాగర్ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక.




**సీకే న్యూస్ నవంబర్ 30 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ధర్మసాగర్ మండల శాఖను హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ చే జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మరోసారి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని ప్రథమ ప్రాధాన్యత ఓటుతో గెలిపించడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ మండల మహాసభలో జిల్లా కార్యదర్శులు సి ఎస్ ఆర్ మల్లిక్, చుంచుకాల లింగారావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె సదానందం పాల్గొన్నారు. టీఎస్ యూటీఎఫ్ ధర్మసాగర్ మండల నూతన కమిటీ అధ్యక్షులుగా టీ. శివరాతన్ సింగ్ ప్రాథమిక పాఠశాల ధర్మసాగర్ బాలికలు , ప్రధాన కార్యదర్శిగా కే. సురేష్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ధర్మసాగర్ బాలురు,ఉపాధ్యక్షులుగా ఎం.గిరిధారచార్యులు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మల్యాకపల్లి, మహిళా ఉపాధ్యక్షురాలు ,కే. రాజమ్మ జిల్లా పరిషత్ ఉన్నత ధర్మసాగర్ బాలురు, కోశాధికారిగా గణేష్ జిల్లా పరిషత్ పాఠశాల ధర్మసాగర్ బాలికలు,కార్యదర్శులుగా
రవీందర్ ప్రాథమిక పాఠశాల ముప్పారం ,రవీందరరెడ్డి యూపీస్ సోమదేవరపల్లి పాఠశాల ,కిరణ్మయి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ధర్మసాగర్ బాలురు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఎటపాక వైపు కరకట్ట మంజూరు చేయాలి.

- కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి.
- సుభాష్ నగర్ కరకట్ట నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి.
- గ్రామసభలో సిపిఎం డిమాండ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** సుభాష్ నగర్ వెనుక గోదావరి కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం అందివ్వాలని గ్రామ సభలో సిపిఎం డిమాండ్ చేసింది. భద్రాచలం ఆర్డీవో అధ్యక్షతన జరిగిన గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల అంశం ఎజెండాగా పెట్టిన గ్రామసభలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడారు. .కరకట్ట నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు అరా, కొర నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం మానుకోవాలని, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గోదావరి ముంపు నుండి భద్రాచలం రక్షణకు కరకట్ట పొడిగించాలని




సిపిఎం అనేక పోరాటాలు చేసిందని ఫలితంగా వచ్చిన ఈ కరకట్టను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని అన్నారు. ప్రస్తుతం నిర్మించే ఈ కరకట్ట 700 మీటర్లు పొడవు మాత్రమే ఉందని దీనికి కేవలం 38 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. దీనితో పాటు రామాలయం నుండి సుభాష్ నగర్ కాలనీ వరకు, బుజ్జి సెంటర్ నుండి ఎటపాక చివరి వరకు కరకట్ట ను అభివృద్ధి చేయాలని దాని ఎత్తు పెంచి, పొడిగించాలని దానికి కావలసిన నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ గ్రామసభలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామితో పాటు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, భూపేంద్ర శాఖ కార్యదర్శి రాధా తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరిన మెదక్ రగ్బీ టీమ్



**నవంబర్ 30 (సి కె న్యూస్)చేగుంట** :ఈ నెల 5వ తేది నాడు చెగుంట లోని ప్రభుత్వ జూనియర్ కాలేజి గ్రౌండ్లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి రగ్బీ సెలెక్షన్ లో మెదక్ జిల్లాకు సెలెక్ట్ అయిన క్రీడాకారులతో ఈ నెల 30,వచ్చే నెల 1,2 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని స్టేడియం గ్రౌండ్ లో జరిగే యస్.జి. ఎఫ్ అండర్ 14 రాష్ట్ర స్థాయి పోటీలకు మెదక్ జిల్లా జట్టు తరలి వెళ్ళడం జరిగిందని కొచ్ కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.గత సంవత్సరం మెదక్ జిల్లా బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించగా,బాలుర జట్టు తృతీయ స్థానం సాధించిందని ఆయన తెలిపారు.అండర్ 14 బాలికల జట్టులో లాస్య,కావ్య,ప్రవస్వీ,దేవి,కల్పన,విలక్షణ,శ్రావణ భార్గవి, నివేదిత,సాహితీ,శ్రావణి,అనురాధ,ఆశ్విత బాలుర విభాగంలో బాలు,కార్తీక్,దీక్షిత్,లక్ష్మణ్,నవదీప్,నందు,సాయితేజ,గణేష్,సాయి నయన్, శ్రీరామ్,శివకుమార్,నమృత్,టీమ్ కోచ్ లుగా మల్లీశ్వరి,శ్రీనాథ్ టీమ్ మేనేజర్లు గా ప్రవీణ్,నర్సింలు వ్యవహరిస్తున్నారని కరణం గణేష్ రవికుమార్ తెలిపారు.

# టీఎస్ యూటీఎఫ్ ధర్మసాగర్ మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక.

**సీకే న్యూస్ నవంబర్ 30 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ధర్మసాగర్ మండల శాఖను హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ చే జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మరోసారి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని ప్రథమ ప్రాధాన్యత ఓటుతో గెలిపించడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ మండల మహాసభలో జిల్లా కార్యదర్శులు సి ఎస్ ఆర్ మల్లిక్, చుంచుకాల లింగారావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె సదానందం పాల్గొన్నారు. టీఎస్ యూటీఎఫ్ ధర్మసాగర్ మండల నూతన కమిటీ అధ్యక్షులుగా టీ. శివరాతన్ సింగ్ ప్రాథమిక పాఠశాల ధర్మసాగర్ బాలికలు , ప్రధాన కార్యదర్శిగా కే. సురేష్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ధర్మసాగర్ బాలురు,ఉపాధ్యక్షులుగా ఎం.గిరిధారచార్యులు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మల్యాకపల్లి, మహిళా ఉపాధ్యక్షురాలు ,కే. రాజమ్మ జిల్లా పరిషత్ ఉన్నత ధర్మసాగర్ బాలురు, కోశాధికారిగా గణేష్ జిల్లా పరిషత్ పాఠశాల ధర్మసాగర్ బాలికలు,కార్యదర్శులుగా
రవీందర్ ప్రాథమిక పాఠశాల ముప్పారం ,రవీందరరెడ్డి యూపీస్ సోమదేవరపల్లి పాఠశాల ,కిరణ్మయి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ధర్మసాగర్ బాలురు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



**సీకే న్యూస్ :** హైదరాబాద్ లో కెసిఆర్ మూవీ ట్రై లో గద్దర్ ను కలిసిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి జి. విజయ్ కుమార్

# విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 30,**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకునే విద్యార్థులకు అందించే ఆహారం కలుషితం అయిన కారణంగా వరుస ఫుడ్ పాయిజన్ లు అయ్యి అనేకమంది విద్యార్థులు మరణానికి గురవుతున్నారు. రాష్ట్రంలోని నారాయణపేట మరియు కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని శైలజ అనే విద్యార్థిని మృతి చెందడం జరిగింది. ఈ వరుస ఘటనలను నిరసిస్తూ , ఈ ఘటనకు కారణమైన అధికారులను సస్పెండ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పెంచాలని అలాగే వారికి పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలని ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించడం జరిగింది. ఈ బంద్ ను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బయ్యు అభిమన్యు పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు గణేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర విద్యా వ్యవస్థను సమీక్షించే విద్యాశాఖ మంత్రి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ లేకపోవడం సిగ్గుమాలిన చర్య. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మధ్యాన్న భోజన పథకం కింద ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ 5.47 , హై స్కూల్ విద్యార్థులకు రూ 8.17 రాష్ట్ర వాట 40 శాతం , కేంద్ర వాట 60 శాతంగా ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఈ చార్జీలు పెరిగిన ధరల కనుగుణంగా ఏ మాత్రం సరిపోవు. మనం బయట టీ కానీ , బిస్కట్ కానీ తినాలంటే 10 రూపాయల కంటే ఎక్కువ ఉంటున్నాయి. భావి భారత పౌరులుగా చెప్పుకునే విద్యార్థులకు ఒకటీ కి అయ్యే ఖరీదు కూడా తమ మధ్యాహ్న భోజనానికి కేటాయించకపోవడం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి సిగ్గుమాలిన చర్య అని చెప్పవచ్చు. ఇంత తక్కువ చార్జీలతో నాణ్యమైన భోజనం పెట్టడం ఎలా సాధ్యం. దీని ద్వారా విద్యార్థులకు అందించే ఆహారంలో కూడా కుళ్ళిన కూరగాయలు, కుళ్ళిన కోడిగుడ్లు , వంట చేసే ప్రాంతం అపరిశుభ్రంగా ఉండటం చేత ఆహారం కలుషితమై విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురై డయేరియా ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చి హాస్పిటల్ పాలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షిణమే మధ్యాహ్న భోజన పథకానికి పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచాలి. విద్యార్థుల మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. వంట చేసే కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిట సభ్యులు ఉదయ్ సురేష్ నవీన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడితే పదవులు అవే వస్తాయి

- అర్హత గల ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 31,**కాంగ్రెస్ ప్రభుత్వం ధనిక,పేద అనే భేదం చూడని పార్టీ అని, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తను చూస్తుందని పినపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామనాథం అన్నారు. శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ

హైదరాబాద్ గాంధీ భవన్ లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల సిద్దేశ్వర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంకు జిల్లా డిసిసి అధ్యక్షులు పోడెం వీరయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశానుసారం పినపాక మండలం నుండి హాజరై మాట్లాడామని తెలిపారు . ఎంతోకాలంగా పార్టీని నమ్ముకొని

నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తనను పార్టీకి మండల అధ్యక్షుడిగా చేసిందని, అది ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వం డబ్బు ఉన్నవారికి, అగ్ర కులాల వారికి పెద్ద పీట వేస్తుండే అని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకి పదవులు దక్కేలా చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో డబ్బులు ఉంటే పనులు, పదవులు రావు అని కష్టపడాలి అని తెలిపారు. సంక్షేమ పథకాలలో లబ్ధి పొందడం కోసం ఎవరూ కూడా నాకు ఎమ్మెల్యే, మంత్రి తెలుసు డబ్బులు ఇస్తే పదవి ఇప్పిస్తా అంటే ఎవరు నమ్మొద్దు అని అర్హత గల ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడాలని పదవులు అవే వస్తాయని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల పెంపు పై మరియు స్థానిక సంస్థల బలోపేతంపై అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతంపై ఆయన మాట్లాడారు.

వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు గతంలో ఎన్నో ఇబ్బందులు పడే వారిని కానీ ఈ సారి గతం కంటే ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఈ సారి కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు చేసిందన్నారు.రైతులు ధాన్యం అమ్మి నెలల కొద్దీ ఎదురు

చూడకుండా డబ్బులు వేగంగా చెల్లించి రికార్డు సృష్టించిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా

రైతులకు ఒకే సారి రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేసిందన్నారు. ఈ ఏడాదిలో రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తు కోసం ప్రభుత్వం రూ.10,444 కోట్లు

సబ్సిడీగా చెల్లించిందన్నారు. అలాగే మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, గృహ జ్యోతి సైతం మంజూరు చేసినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సారథ్యంలో భద్రాద్రి జిల్లాలో ప్రతి పేదవాడికి ఈ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.

# రాష్ట్రం లో విద్యా శాఖ మంత్రిని నియమించాలి

- ప్రభుత్వ పాఠశాలలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి
- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ సులిగిరి అధ్యక్షుడు



**కొల్లాపూర్ నవంబర్ 30 (సీకే న్యూస్ ప్రతినిధి)** పెంట్లవెల్లి మండల కేంద్రంతో పాటు ఆయా పరిధిలోని అన్ని గ్రామాలలో శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవంతంగా బంద్ కార్యక్రమాలను పెంట్లవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగిరి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవట్లేదని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లేకపోవడం వలన ఫుడ్ పాయిజన్ లు జరుగుతున్నాయని ఆయన ప్రభుత్వ పనితీరుపై మండిపడ్డారు. వంట కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించి వారికి ఎప్పటికీ అప్పుడు బిల్లులు అందేలా చూడాలన్నారు వారిని నిర్లక్ష్యం ద్వారా కూడా ఫుడ్ పాయిజన్లు జరుగుతున్నాయని వారికి ఇచ్చే జీతాలు వారికి చెల్లిస్తే నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించే అవకాశం ఉందని ఆయన అన్నారు. సంక్షేమ హాస్టల్లో సీట్ల కొరకు గతంలో పోటీ పడుతుంటే ప్రస్తుతం ఫుడ్ పాయిజన్ జరగడం ద్వారా హాస్పిటల్ లలో బెడ్ల కొరకు పోటీపడుతున్నారని ఆయన ప్రభుత్వ నిర్లక్షాన్ని విమర్శించారు .రాష్ట్రవ్యాప్తంగా వరుసగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ లు జరగడం ఎక్కువయ్యాయని రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి ఎంతగానో అవసర పడుతున్న సీఎం రేవంత్ రెడ్డి తోనే పెట్టుకొని విద్యార్థులకు తీవ్ర నష్టాన్ని కలగజేస్తున్నారని వారన్నారు. తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం అయితే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మంజునాథ్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ ,ప్రకాష్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీల కన్నా సైబర్ మోసాల ద్వారా ఘరానా మోసం

- బ్యాంకు, పోలీసు అధికారుల సమన్వయంతోసైబర్ నేరాల నియంత్రణ
- మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం, నవంబర్ 31:**బ్యాంకు సిబ్బంది, పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే సైబర్ నేరాలను నియంత్రించవచ్చని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు. పినపాక మండల పరిధిలోని ఈ. బయ్యారం పోలీస్ స్టేషన్ లో మండల వ్యాప్తంగా వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు మేనేజర్లతో బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక, సైబర్ నేరాలు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ చోరీల కన్నా సైబర్ మోసాల ద్వారా ప్రజలు ఎక్కువ మొత్తంలో నగదు పోగొట్టుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని, ఈ నేరాలను తగ్గుముఖం పట్టేలా, నగదు పోగొట్టుకున్న భాదితులకు న్యాయం చేసే దిశగా బ్యాంకు అధికారులు, పోలీసులు సమన్వయంతో తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా నిరక్ష్యరాసులు, గిరిజనులు మండలంలో ఎక్కువగా ఉన్నందున వారు రోజువారీ కష్టబడి సంపాదించిన సొత్తు అవగాహన లోపంతో పోగొట్టుకొంటున్నారని తెలిపారు. మోసగాళ్లు కొత్త కొత్త తరహాల్లో మోసాలకు పాల్పడుతూ, ప్రజల నుండి డబ్బులను దోచేస్తున్నారని, వాటిని నియంత్రించేందుకు బ్యాంకు అధికారులు కూడా సకాలంలో స్పందించి, తమ వంతు సహకారాలను పోలీసు అధికారులకు అందించాలని కోరారు. పోలీసు అధికారులు కూడా దర్యాప్తులో భాగంగానే బ్యాంకుల నుండి సమాచారాన్ని కోరుతున్నారన్న విషయాన్ని అధికారులు గ్రహించాలన్నారు. సమాచారాన్ని సకాలంలో ఇవ్వకుంటే మోసానికి పాల్పడిన వ్యక్తి తప్పించుకొనే అవకాశంతోపాటు నిందితుడి బ్యాంకు అకౌంటులో జమ అయిన నగదును ఇతర ఖాతాల్లోకి మళ్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా నగదు తిరిగి పొందే అవకాశాలు తక్కువని ఆయన చెప్పారు. ఎక్కువ మొత్తంలో నగదు లావాదేవీలు జరిపే అనుమానాస్పద బ్యాంకు అకౌంట్లపై నిఘా పెట్టాలని సూచించారు. ఫేక్ లోన్‌యాప్‌ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్‌లను పంపి ఇన్వెస్ట్‌మెంట్ చేయాలని నమ్మించడం, డిజిటల్ అరెస్టు, ఫెడెక్స్, బ్లూ డాట్ కొరియర్స్, క్రెడిట్ కార్డు, ఒటిపి మోసాలు వంటి వాటి గురించి బ్యాంకు అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు . ఎవరైనా ఆన్‌లైన్ మోసాల బారిన పడి బ్యాంకులకు వస్తే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ- 1930, వెబ్‌సైట్ గురించి అవగాహన కల్పించి, ఫిర్యాదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్, బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# 6గ్యారంటీలు అమలు చేయనందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పైన డిసెంబర్ 1 నుండి 5వ తారీఖు వరకు బిజెపి నిరసన ర్యాలీలు

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**

ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది లిఈ సమావేశంలో కాశీనాథ్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి వాటి నెరవేర్చకుండా విజయోత్సవాలు చేయడం సిగ్గుచేటు తేదీ 1 నుండి 5 వ తేదీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండ కడుతూ బైక్ ర్యాలీలో నిరసన కార్యక్రమాలు మండలం లోని అన్ని గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా స్పోక్ పర్సన్ బొబ్బిలి ఇంద్ర రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు ఎరుకల వాసుదేవ్ బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్ ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడిసాగర్



బీజేవైఎం జనరల్ సెక్రెటరీ లోడి మహేష్ ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ గజ్జెల్లి మధు బీజేవైఎం ఉపాధ్యక్షులు ఆకుల రవీందర్ బీజేవైఎం అధికార ప్రతినిధి సూర్య గ్రామ శాఖ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య భూత అధ్యక్షులు పొడుగు వెంకటేశం సోషల్ మీడియా అనిల్ ఆకుల సత్తయ్య సత్యనారాయణ చారి ఎలిమినేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ కమిటీ చైర్మన్ ని అభినందించిన కాంగ్రెస్ శ్రేణులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** ఇటీవలే మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన మాజీ జెడ్పిటిసి తెల్లం సీతమ్మను భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ కి పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువా కప్పి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భీమవరపు వెంకటరెడ్డి అరికెల తిరుపతిరావు లు మాట్లాడుతూ భద్రాచల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భద్రాచలం శాసన సభ్యులుగా తెల్లం వెంకటరావు గెలిచి నటువంటి నియోజకవర్గం అభివృద్ధి బాటల పయనిస్తుందని ఎమ్మెల్యే సహకారం తో వ్యవసాయ మార్కెట్ కమిటీని కూడా అభివృద్ధి చేయాలని కోరారు. ఇటీవలే వ్యవసాయ శాఖ మంత్రి ని కలిసి సమీకృత వ్యవసాయ మార్కెట్ గా అభివృద్ధి చేయాలని స్థానిక శాసనసభ్యులు వెంకట్రావు వినతి పత్రాన్ని అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్రా రాము తదితరులు పాల్గొన్నారు

# డిసెంబర్ 01 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం.

- వారి ప్రవర్తనలో మార్పు తీసుకోని రావటానికి కృషి.
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్ భాస్కర్ నాయక్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,**తెలంగాణ ప్రభుత్వం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతి సంవత్సరం డిసెంబర్ 01 న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం, ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నాం. జిల్లాలో 2,998 మంది వ్యక్తులు హెచ్ఐవి పాజిటివ్ లుగా ప్రధాన ఆసుపత్రి లో గల ఎ.ఆర్.టి. కేంద్రంలో నమోదు చేయించుకొని ప్రతి నెల క్రమం తప్పకుండ మందులు వాడుచున్నారు. ఇందులో వేరే పెన్షన్ కాకుండా అర్హులైన 1,206 మంది ఎ.ఆర్.టి. ఆసరా పెన్షన్ పొందుతున్నారు.జిల్లాలో ప్రతి నెల కొత్తగా సుమారు 25 హెచ్.ఐ.వి. పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నవి. ఇందులో 1 గర్భిణి స్త్రీలు కూడా ఉంటున్నారు. జిల్లాలో హై రిస్క్ ప్రవర్తన కలిగిన వ్యక్తులు సుమారు 14,718 మంది ఉన్నారు. ఇందులో ఫిమేల్ సెక్స్ వర్కర్స్ 11,677 స్వలింగ సంపర్కులు 2,684 ట్రాన్స్ జెండర్స్ - 357 ఇప్పటివరకు నమోదు అయినారు. వీరి కోసం జాగృతి, గాడ్ దేరిసా మహిళా మండలి సెక్యూర్ అనే స్వచ్ఛంద సంస్థలు భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లాలో పనిచేస్తూ, వారి ప్రవర్తనలో మార్పు తీసుకోని రావటానికి కృషి చేస్తున్నాయి. వై ఆర్ జి కేర్ లింకు వర్కర్స్ స్కీమ్ గ్రామీణ ప్రాంతల లో హై రిస్క్ ప్రవర్తన కలిగిన వ్యక్తుల కోసం పని చేయటం జరుగుతుంది.జిల్లాలో ఐ.సి.టి.సి. కేంద్రాలు - 6, ఎఫ్ ఐ.సి.టి.సి. కేంద్రాలు - 46, ఎ.ఆర్.టి. కేంద్రాలు -1 లింక్ ఎ.ఆర్.టి. కేంద్రాలు 4, సుఖ వ్యాధి కేంద్రాలు -2 రక్త నిధి కేంద్రాలు -6 హెచ్ఐవి నివారణ నియంత్రణ కొరకు పని చేస్తున్నాయి.

ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అక్టోబర్ జిల్లాలో 87,923 వ్యక్తులకు హెచ్.ఐ.వి నిర్ధారణ కొరకు రక్త పరీక్షలు నిరహించగ 180 (0.2 శాతం) మంది హెచ్.ఐ.వి. పాజిటివ్ లుగా నిర్ధారించారు. ఇందులో గర్భిణి స్త్రీలకు 22,531 హెచ్.ఐ.వి నిర్ధారణ కొరకు రక్త పరీక్షలు నిరహించగ 5 (0.02 శాతం) మంది హెచ్.ఐ.వి. పాజిటివ్ లుగా నిర్ధారించటం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భాస్కర్ నాయక్ ప్రకటనలో తెలియజేసినారు.

## బాధిత కుటుంబానికి రెండు లక్షల 50 వేల ఎల్ఓసి అందజేసిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**డిసెంబర్ 01 (సీ కే న్యూస్) చేగుంట :**అక్బర్ పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన బుచ్చగారి చంద్రశేఖర్ ఆపరేషన్ గురించి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని బాధితుని భార్య శ్రీమతి బుచ్చగారి మౌనిక,కి %ూజ% అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట మండల అధ్యక్షుడు అక్కం స్వామి,మమ్ము గౌడ్, జీడిపల్లి రమేష్, తేజ రంగమయిన రాజు, బుచ్చగారి రాములు, జుట్టు నవీన్, మదెల స్వామి,రేపాక మహేష్, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి
- సింగరేణి డిపార్ట్మెంట్ అధికారులకు వినతిపత్రం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 30,**ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం , జెకె సివిల్ ఈ ఈ, వెంకటేశ్వర్లు, స్టోర్, ఇంజనీర్,నాగేశ్వరరావు జిఎం ఆఫీస్ ఇన్చార్జి ఎస్ఓటోజియం, డి రామస్వామి లకు కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడిని అరికట్టాలని వారికి కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని అనేక ఆందోళనలు చేసిన సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడంలేదని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిసెంబర్లో జరిగే అసెంబ్లీ సమావేశాలలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన లీవులు పండగ జాతీయ పండుగ, మస్టర్తో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సింగరేణిలో పెనాల్టీలను రద్దు చేయాలన్నారు. సింగరేణిలో తొలితరం కాంట్రాక్టు కార్మికులకు

కనీస వేతనాలకు నోచుకుని కోల్, ట్రాన్స్పోర్ట్, వేబ్రిడ్జి లోడింగ్ అన్లోడింగ్, నర్సరీ, శాండ్ బంకర్, తదితర డిపార్ట్మెంట్ కార్మికులను, కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధహక్కులు అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, పి ఎస్ సి డబ్ల్యూయు ఇల్లందు బ్రాంచ్ కమిటీ నాయకులు, భూక్య రాజేష్, ఉట్ల రాజేష్, శ్రీను, రాజేశ్వరి, విజయ, సైదా మహేష్, సీతారాములు, చారి, మల్లిక, ప్రణయ్, మంజు, ఫాతిమా, సుభద్ర, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# స్పర్శ-కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన కార్యక్రమం-డాక్టర్ దుర్గా భవాని



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 31,** కుష్టి వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని సూచించారు. శనివారం స్పర్శ-కుష్టు వ్యాధి నిర్మూలన పైన అవగాహన కార్యక్రమం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ దుర్గా భవాని వ్యాధి లక్షణాలను వివరించారు. వ్యాధిని త్వరగా గుర్తించడం వల్ల సకాలంలో వైద్యం అందించి కాపాడగలుగుతామని, అందుకోసం ప్రతి ఒక్కరు సామజిక బాధ్యత కలిగి వ్యాధి నిర్మూలన కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కుటుంబంలో లేదా పొరుగు వారిలో లేదా ఈ సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటిని తాకినప్పుడు లేదా దాని మీద నొప్పి కలిగించినప్పుడు తెలియకపోతే వారిని సమీప ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ను సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని తగిన చికిత్స తీసుకోవాలన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తులను కుష్టు వ్యాధి కారణంగా అంగవైకల్యం ఏర్పడిన వారి పట్ల శ్రద్ధ వహించాలని వారిని సమీపంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి చికిత్స తీసుకునేలా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు
అనంతరం జిల్లా కలెక్టర్ సందేశాన్ని చదివి వినిపించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. డిసెంబర్ 2 నుండి 15వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సత్యవతి, హెచ్ ఈ ఓ హనుమంతు, హెచ్వి సునీత, ఎమ్మెల్హెచ్ పిఎస్ సుష్మ, పవన్, రామరాజు, ఏఎన్ఎం లు,ఆశాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు పండుగ లైవ్ టెలికాస్ట్ లో పాల్గొన్న చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**డిసెంబర్ 01 (సీ కే న్యూస్)చేగుంట :** చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ నాయకులకు,కార్యకర్తలు,రైతులతో,అధికారులు తో కలిసి చేగుంట రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో లైవ్ టెలికాస్ట్ ద్వారా రైతు పండుగ ఉత్సవాల చూడడం జరిగింది, ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారులు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, దుబ్బాక యూత్ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్,మ్యాకల పరమేష్, మాజీ సర్పంచ్ కొండి మల్లేష్, యాదయ్య నర్సయ్య వివిధ గ్రామాల రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన వర్కర్లకు అవగాహన సదస్సు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,**జిల్లాలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు ఈరోజు కొత్తగూడెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. వెంకటేశ్వరా చారి అధ్యక్షతన ఆనందఖని యందు అవగాహన సదస్సు నిర్వహించడమైనది ఇట్టి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.




మధ్యాహ్న భోజనం వంట చేసే గ్రూప్ సభ్యులు తప్పని సరిగా సుచి, శుభ్రత, పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు వంట చేయుటకు ముందుగానే కాళ్లు చేతులు పరిశుభ్రంగా కడగాలని తలకు టోపీ ధరించి పరిశుభ్రమైన వాతావరణం లో మాత్రమే పాఠశాల ఆవరణలో మాత్రమే భోజనం వండాలని సూచించారు.

పాఠశాలకు వచ్చిన బియ్యం ముందుగానే శుభ్ర పరుచుకుని ఒక మంచి శుభ్రమైన డబ్బాలో పోసుకొని శుభ్రమైన నీటితో మాత్రమే వంట చేయాలని ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించడం జరిగినది. వంటకు ఉపయోగించే కూరగాయలు సాధారణంగా మునగాకు, కరివేపాకు, చింతాకు స్వయంగా పండించినదైతే చాలా మేలని పిల్లలకు బలాన్ని చేకూరుస్తాయని బయట షాప్ ల ద్వారా తీసుకువచ్చే కూరగాయలు శుభ్రమైన నీటితో కడగాలని అందులో పుచ్చులు పురుగులు పట్టినయ లేదా జాగ్రత్తగా చూసి వండాలని పిల్లలకేదైనా అనర్థం జరిగినట్లయితే ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఆరోగ్యం బాగోలేని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి వారికి భోజనం అందించాల్సిన అవసరం ఉంటేనే అందించాలని లేనియెడల ఉపాధ్యాయులకు విషయం తెలియపరిచి ఇంటికి పంపించేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎం .వెంకటేశ్వర చారి,జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ఎఫ్ ఏ ఓ శ్రీనివాస్ కొత్తగూడెం మండల విద్యాధికారి యం. ప్రభుదయాళ్ చుంచుపల్లి మండల విద్యాధికారి బి. బాలాజీ, లక్ష్మీదేవిపల్లి పి.కృష్ణయ్య మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# రైతు నేస్తం పేరిట ఆన్లైన్ సేవలు ప్రారంభమయ్యాయి

- మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

**సికే న్యూస్, పినపాక నియోజకవర్గం నవంబర్ 31,**వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంతోపాటు విస్తరణ సేవలు విస్తృతం చేసేందుకు రైతునేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం అందుబాటులోకి వచ్చిందని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం పినపాక మండల కేంద్రంలో గల రైతు వేదికలో సచివాయంలో ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారని, ఆ వీడియో కాన్ఫరెన్స్ ను రైతులతో కలిసి వీక్షించినట్లు గా తెలిపారు. వ్యవసాయం రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం ద్వారా రైతులకు నూతన సాంకేతికత



పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించి పంటల ఉత్పత్తి పెంచాలన్నది వ్యవసాయ శాఖ లక్ష్యం అని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నేడు కొత్తగూడెంలో 2 కే రన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఇల్లందు క్రాస్ రోడ్డు నుంచి రామచంద్ర డిగ్రీ కాలేజ్ వరకు 2కే రన్ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు...

# విద్యా సంస్థల బంద్ విజయవంతం.

- తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,**ఫుడ్ ఫాయిజన్ ఘటనలు పై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం- పి డి ఎస్ యు.

భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ లో భాగంగా భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల సంపూర్ణ బంద్ విజయవంతం. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు అనంతరం వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు శివ ప్రశాంత్, భూపెందర్ మాట్లడుతూ రాష్ట్రంలో రోజు రోజుకు విద్యావ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్ట్ పట్టిస్తుందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా రోజుకో జిల్లాలో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్వస్థ కు గురవుతున్నారని విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్రంలో వరుసగా ఫుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు. విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనీ వారు అన్నారు. పాఠశాల సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయి. రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయి. నాసిరకం భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు రోజు రోజుకీ పిట్టల్ల రాలిపోతుంటే ప్రభుత్వం కళ్ళు ఉండి కూడా చూడలేని



గుడ్డివాడిలా వ్యవహరిస్తుందని, రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి విద్యా శాఖమంత్రి లేకుండానే ఒక్క సంవత్సరం గడిచిపోతుంది. ఈ సమస్యలు పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయింది. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా బందు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే భద్రాచలం పట్టణం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలన్ని బంద్ నిర్వహించడం జరిగిందని, తక్షణమే ముఖ్యమంత్రి విద్యా శాఖ, వసతి గృహాలు,గురుకులాలు, కెజిబివిల పై రివ్యూ చేసి , సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. పెరిగిన ధరలకు అనుకూలం గా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు, విద్యాశాఖ మంత్రి ని తక్షణమే నియమించాలని డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య పై సమరశీల పోరాటలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భద్రాచలం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలన్నీ స్వచ్ఛందంగా బందు ను జయప్రదం చేశారు అని వారు అన్నారు. బందు జయప్రదం కు సహకరించిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు నాయకులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌడమ్మ గుట్ట ఆంజనేయస్వామి శ్రీకృష్ణ గోశాలకు ఒక ట్రాక్టర్ గడ్డి బహుమానం

మోతిఘనపూర్ వాస్తవ్యులు రామస్వామి గౌడ్ మరియు వినాయక డిజిటల్. వినాయక కిరాణం జనరల్ గంజ్,మల్లేష్ గౌడ్. వారి సహకారంతో



**సి కే న్యూస్ షాద్ నగర్ : నవంబర్ 30** :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ శ్రీ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలోనీ గోవులకు కోసం ఒక ట్రాక్టర్ వరిగడ్డి మోతిఘనపూర్ వాస్తవ్యులు రామస్వామి గౌడ్ మరియు వినాయక డిజిటల్ వినాయక కిరాణం జనరల్ గంజ్,మల్లేష్ గౌడ్. వారి సహకారంతో ఇవ్వడం జరిగింది. అలాగే గోరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు.అలాగే సకల దేవతలు ని లయమ్మైన గోమాతకు ఎంతో పుణ్యం చేసుకుంటే కానీ ఈ అవకాశం మనకు రాదు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సకల దేవతలకు శుభాశీస్సులు పొందాలని వారు అన్నారు.వారిని 6 వార్డు కౌన్సిలర్ లత శ్రీ శ్రీశైలం గౌడ్. వారికి ధన్యవాదాలు తెలియజేశారు...

# సింగరేణి సమస్త సమాచారం మీ చేతుల్లోనే !



- సింగరేణి సోషల్ మీడియా మాధ్యమాల క్యూ- ఆర్ కోడ్ లను విడుదల చేసిన సింగరేణి ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 30,**సింగరేణికి సంబంధించిన ప్రగతి, సంక్షేమం తదితర సమాచారం ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు సింగరేణి ప్రజా సంబంధాల శాఖ వినియోగిస్తున్న అన్ని సోషల్ మీడియా మాధ్యమాల క్యూఆర్ కోడులను సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ శనివారం సింగరేణి భవన్ లో ఆవిష్కరించారు. ఈ క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయడం ద్వారా సింగరేణి ప్రజా సంబంధాల విభాగం నిర్వహిస్తున్న సోషల్ మీడియా వేదికలైన ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్, ఎక్స్ (గతంలో ట్విట్టర్) మరియు లింక్డ్ఇన్ లలో సింగరేణి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బొగ్గు, విద్యుత్ ద్వారా సేవలందిస్తున్న సింగరేణి తన ఉద్యోగుల సంక్షేమం, కొత్త ఉద్యోగాల కల్పన, సామాజిక బాధ్యత కార్యక్రమాలు, నిరుద్యోగులకి ఉపాధి అవకాశ శిక్షణలు, పర్యావరణహిత చర్యలు వంటి అనేక కార్యక్రమాలు చేపడుతోందని ముఖ్యంగా రక్షణ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ విషయాలను ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా వివరించాలన్న ఉద్దేశంతో సింగరేణి సామాజిక మాధ్యమాల కు మరింత ప్రచారం మరియు వినియోగం కల్పించడానికి క్యూఆర్ కోడ్ లు రూపొందించి విడుదల చేస్తున్నామన్నారు. వీటిని గనుల్లో, కార్యాలయాల్లో, వివిధ శాఖల్లో ఉంచుతామని కార్మికులు, స్థానికులు వీటిని స్కాన్ చేసి సింగరేణి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను అనుసరించాలని తద్వారా సింగరేణి గురించి తాజా సమాచారాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పి అండ్ పి మరియు పర్సనల్ జి.వేంకటేశ్వర రెడ్డి, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ జి.ఎం (సి.డి.ఎన్) ఎస్. డి.సుభానీ పాల్గొన్నారు.



# బి.సి హక్కుల సాధనకు దేశ వ్యాప్త ఉద్యమం చేయాలి

- చైతన్య రాహిత్యంతోనే బి.సి లు అణచివేతకు గురవుతున్నారు.
- ఐక్య సంఘటనతో బి.సి రాజ్యాధికారం
- ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్



**సికె న్యూస్, హనుమకొండ: నవంబర్ 31,** బి.సి హక్కుల సాధన, కుల జనగణన, చట్టసభల్లో బి.సి వాటా సాధన కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేయాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. మంచిర్యాల జిల్లా బి.సి ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఓడపెల్లి మనోహర్ అధ్యక్షతన శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రం హెచ్.బి ఫంక్షన్ లో జరిగిన బి.సి చైతన్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బి.సి ల కుల జనగణన సమస్య దేశ వ్యాప్త సమస్య అని, కేంద్ర ప్రభుత్వం జనగణలో కుల గణన చేయాల్సిన బాధ్యత నుండి తప్పుకొని రాష్ట్రాల మీద వేసి బి.సి లకు సమస్యలు సృష్టిస్తుందని అన్నారు. రాష్ట్రాలు చేసిన కులగణనకు ఉన్నత న్యాయస్థానాలు అడ్డుపడుతున్నాయని, 2010 సంవత్సరం వాజిపేయి ప్రభుత్వ కాలం నుండి కుల జనగణన చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం నేడు బి.సి లకు మోసం చేస్తోందని అన్నారు. కులాలుగా, సంఘాలుగా విడిపోయిన బి.సి సమాజం ఐక్య ఉద్యమాలతోనే హక్కులతో పాటు చట్టసభల్లో వాటా సాధించవచ్చని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన అంశాల సాధన కోసం పోరాడుతోనే దేశవ్యాప్తంగా జరుగు జనగణనలో కులాన్ని చేర్చాలనే డిమాండుతో దేశవ్యాప్త ఉద్యమం చేయడానికి బి.సి లు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హిందూ బి.సి మహాసభ రాష్ట్ర అద్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లను గత బి.ఆర్,ఎస్ పార్టీ, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తూ ఒక్క శాతం పేదలు కూడా లేని ఆధిపత్య వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ బి.సి లకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇ డబ్ల్యు ఎస్ రద్దు కోసం ఉద్యమ నాయకులు దేశ రాజధాని ఢిల్లీలో ఆమరణ నిరహార దీక్షకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి సమాజ్ వ్యవస్థాపక అద్యక్షులు సంగెం సూర్యారావు మాట్లాడుతూ మంచిర్యాల ఒకప్పుడు బి.సి ల కంచుకోట అని, ఓటు పరంగా బి.సి లు బలంగా ఉన్నప్పటికీ ఆధిపత్య వర్గాలను అందలం ఎక్కించడం బాధాకరమని అన్నారు. బి.సి ప్రజల సమస్యలను పట్టించుకోని బి.సి సమాజంతో సంబంధాలను కొనసాగిస్తే మంచిర్యాల లాంటి నియోజకవర్గాల్లో బి.సి లు ఎమ్మెల్యేలుగా గెలుస్తారని అన్నారు. బి.సి లు ఆధిపత్య వర్గాల చుట్టూ తిరగడం వొదిలేసి స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. బి.సి ల ఓట్లు బి.సి లు వేసుకుంటే ఆధిపత్య నాయకుల చుట్టూ తిరిగే అవసరముండదని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి ఐక్య వేదిక నాయకులు రంగు రాజేశం, నరెడ్ల శ్రీనివాస్, న్యాయవాదులు కర్రె లచ్చన్న, పల్లె ప్రశాంత్, వివిధ సంఘాల నాయకులు గుమ్ముల శ్రీనివాస్, సింగరేణి జేఏసీ నాయకులు పెట్టం లక్ష్మన్, పల్లె భూమేష్, ఆకిరెడ్డి శంకర్, కేదారి, పెద్దోళ్ల చంద్రకాంత్, ఎం.డి లతీఫ్, అక్కల రమేష్, అందే సంతోష్ బాబు, ఆగయ్య, రాజేశ్వరి, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక వాదులకు తగిన బుద్ధి చేస్తాం

- బోయ రామచంద్రం



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి(శ్రీనివాస్) నవంబర్ 30:** ఉమ్మడి గా ఉన్న ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు 59ఉపకులాలకు అందాలనే డిమాండ్ తో 30సంవత్సరాలు గా పోరాటం చేసి సాదించిన ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న వారికి తగిన బుద్ధి చెప్తామని దళిత సంఘం నాయకుడు బోయ రామచంద్రం హెచ్చరించారు. శుక్రవారం నాడు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమావేశ మందిరంలో జరిగిన ఎస్సీ వర్గీకరణ కు మద్దతుగా జరిగిన సమావేశం లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణకు మద్దతు తెలుపుతుంటే కేవలం 75 సంవత్సరాలు గా రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్న వారు వర్గీకరణనను వ్యతిరేకించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, బోయ దేవేందర్, అల్మాసిపేట కృష్ణ, బక్క శ్రీనాథ్, కొరగోని లింగస్వామి, చింతల సాయిలు, బక్క శంకర్, ఊదరి శ్యామ్, బోయ రాము, దొనకొండ కృష్ణ, ఆరుట్ల లింగస్వామి, గ్యార సుధాకర్, బొడ్డు గణేష్, ఊదరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాలో ఘనంగా సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు.

- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్య నారాయణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పామి లేరు లో ఘనంగా సఖీ జాతీయ మహిళా మండలి వనభోజనాలు నిర్వహించారు. కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, పాల్వంచ నుండి సఖి జాతీయ మహిళా మండలి సోదరీమణులు అత్యధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది. ఖమ్మం నుండి నేషనల్ కమిటీ, హైదరాబాదు నుండి నేషనల్ కమిటీ ముఖ్య సభ్యులు హాజరు కావడం జరిగింది. కార్తీక వనభోజనాలు నిజంగా వనంలో జరగడం చాలా సంతోషదాయకంగా ఆనందదాయకంగా ఉన్నదని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. తెలుగువారి సాంప్రదాయాలకు, ఆచారాలకు, అభిరుచులకు ప్రత్యేకమైనది మన భోజనాల కార్యక్రమం అని తెలియజేశారు.

కులాలకు అతీతంగా, మతాలకతీతంగా, ప్రాంతాలకతీతంగా సోదరీమణులు అందరూ ఒకే చోట హాజరై సంతోషాలను ఆనందాలను పంచుకోవడం చాలా సంతృప్తిని ఇచ్చిందని నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. పామిలేరులో సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల విందుగా కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

గోదావరి పరివాహక ప్రాంతమైన పాములేరు లో మంచి వాతావరణంలో సఖీ జాతీయ మహిళా మండలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వన భోజనాల కార్యక్రమం జరిగినది. సఖి జాతీయ మహిళా మండలి వనభోజనాల కార్యక్రమానికి హాజరైన సోదరిమణులందరికీ బహుమతులను కానుకగా వనభోజనాల సందర్భంగా ఇవ్వడం జరిగినది

ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూష, నేషనల్ కో చైర్ పర్సన్ అనిక గౌరీ, నేషనల్ ట్రెజరర్ రాయలబిసంధ్య, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు కుంజా రమాదేవి, షేక్ షాహిన్, మహేశ్వర పు మాధవి, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జన్నా స్వర్ణలత, నేషనల్ కమిటీ మెంబర్స్ తోటమంగా, జీడిదేవి, నేషనల్ సెక్రటరీ సిహెచ్ నాగమణి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రణబోతు ఉమా, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఈశ్వరమ్మ, మణుగూరు ఇంచార్జ్ వేముల స్వరూప, జిల్లా సెక్రటరీ బత్తుల సుజాత, జిల్లా జాయింట్ సెక్రెటరీ గైని లక్ష్మీబాయి, లావణ్య, వసుమతి, రూప, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మంగాదేవి, సీత, సమ్మక్క, కొమరం నిర్మల, శాంత కుమారి, గైని మానస, ఊటుకూరు సింధు, శిరీష, హేమ తదితర మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు కూలీలు మృతి

- తిమ్మాపూర్ హుక్స్ కంపెనీ వద్ద సంఘటన
- మరో ఇద్దరికి గాయాలు



**సి కే న్యూస్ షాద్ నగర్ :నవంబర్ 30:**
ట్రాక్టర్ బోల్తా పడి ఓ వలస కూలి,ఓ చిన్నారి మృతి చెందారు.మరో ఇద్దరు కూలీలు గాయపడ్డారు.ఈ సంఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ హుక్స్ కంపెనీ వద్ద జరిగింది.ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని రెడ్డిపాలెంలో పత్తి తీసేందుకు కర్నూలు నుంచి వరస కూలీలు శనివారం రాత్రి ట్రైన్ లో తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ కు వచ్చారు.'వారిని రెడ్డిపాలెంకి చెందిన ఓ ట్రాక్టర్ ఎక్కించుకొని తీసుకెళ్తుంది.ఈ నేపథ్యంలో తిమ్మాపూర్ హుక్స్ కంపెనీ వద్దకు వెళ్లగానే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో కూలి, చిన్నారి మమత అక్కడికక్కడే మృతి.మరో ఇద్దరు కూలీలు ఉరవకొండమ్మ,వెంకటేశ్వరమ్మ కు గాయాలయ్యాయి.వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కొత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# రైతును రాజు చేసే లక్ష్యమే.. కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..





**సికె న్యూస్ ప్రతినిధి సత్తుపల్లి** –తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని కొత్తూరు గ్రామంలోని రైతు వేదికలో రైతుల పండుగ కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కొత్తూరు రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్రపటాలకు ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, రైతులు పూలాభిషేకం చేశారు.అనంతరం మహబూబ్ నగర్ జిల్లా నుంచి ప్రసారమవుతున్న సీఎం రేవంత్ రెడ్డి రైతుల పండుగ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం టపాసులు కాల్చి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ... ప్రజలంతా మంచి నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క సంవత్సరంలోనే 55 వేల కోట్లకు పైగా రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. రైతులు ను పట్టించుకోవటం చేతగాని బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలుకు ఎన్నికలు వచ్చాయంటే రైతులు గుర్తుకొస్తారు అన్నారు. పట్టుమని లక్ష రూపాయలు రుణమాఫీ చేయటం చేతగాని బిఆర్ఎస్ వాళ్లకు... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదన్నారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ...కాంగ్రెస్ అంటేనే పెద ప్రజల, రైతుల పక్షపాతి అని, ప్రకటించిన సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా... ప్రజావసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సత్తుపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,కౌన్సిలర్లు, పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు..

## పాప వైద్యానికి రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషమ్మ దంపతులు ఆర్థిక సహాయం.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక గ్రామంలోని గోడేటి రమణయ్య కు రెండు సంవత్సరాల వయసు గల పాపకు ఊపిరితిత్తుల కు నిమ్ము వచ్చి భద్రాచలం జాబిలి హాస్పిటల్ లో జాయిన్ చేయగా పరిస్థితి విషమించడంతో వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ లో జాయిన్ చేయమని చెప్పినారు. ఈ పాప వాళ్ళ కుటుంబం నిరుపేద కావడంతో విషయం తెలుసుకున్న రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి- విజయ భాస్కర్ దంపతులు వెంటనే స్పందించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సీనియర్ నాయకులు పాటి చలపతి రావు ఆధ్వర్యంలో కుమార్తె తల్లికి అందజేశారు. పాప యొక్క తల్లి దండ్రులు, వెంటనే స్పందించి తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాటి. సంపత్ కుమార్, బాచినేని శ్రీకాంత్, అలవాల వెంకట్రావు, దుద్దుకూరు రాము , మాజీ జెడ్పిటిసి గోడేటి రవి కుమార్, గోడేటి ముత్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి డీకే అరుణమ్మ పోరాటంతో లగచెర్ల గిరిజన రైతుల పోరాటం విజయం..

- కేశంపేట మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి



**సి కే న్యూస్ షాద్ నగర్ : నవంబర్ 30:** లగచెర్ల గిరిజనుల భూముల విషయంలో కేశంపేట మండల బిజెపి సీనియర్ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాతు,గిరిజన రైతుల మరియు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణమ్మ పోరాటం పలించిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అతికొద్ది కాలంలో విఫలం చవిచూసిందనిపేర్కొన్నారు గిరిజనులతో పెట్టుకుంటే తగిన గుణపాఠం జరిగిందని రైతుల జోలికి వస్తే ఎన్నో ప్రభుత్వాలు పడిపోయాయని ఈ ప్రభుత్వం కూడా అతి త్వరలోనే పడిపోతుందని హెచ్చరించడం జరిగింది. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చకపోగారైతులను మోసం చేస్తున్న ఈ ప్రభుత్వానికి వచ్చే స్థానికలు ఎన్నికలో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించడం జరుగుతుంది. లగచర్ల ఒక గుణపాఠం అయిందని గిరిజనలపై అరాచకం ఇకనైనా మారకపోతే వచ్చే స్థానిక సంస్థల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించడం జరుగుతుంది.

## పి డి ఎస్ యూ అధ్వర్యంలో విజయవంతమైన ప్రభుత్వ విద్యాసంస్థల బంద్




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 30,** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలో ఫుడ్ పాయిజన్ ఘటనలకు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ కు పి డి ఎస్ యూ –యూ ఎస్ ఎఫ్ ఐ – ఏ ఐ ఎస్ బి లు పిలుపునివ్వటం జరిగింది. అందులో భాగంగా శనివారం ఇల్లందు పట్టణంలో ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయటం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా నాయకుడు కా..వివేక్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని పాలకులు ప్రభుత్వ అధికారులు విస్మరించారని, విద్యారంగం పట్ల కనీస బాధ్యత వహించడం లేదని, దీని మూలాన ప్రభుత్వ విద్యాలయాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. కనీస వసతులు లేని దుస్థితి. మరుగుదొడ్లు లేని మూలాన విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మంచినీరు పక్కా భవనాలు లేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఉంది. పెద్ద కొద్ది రోజులుగా గురుకులాలలో ఫుడ్ పాయిజన్ మూలాన వివిధ జిల్లాలలో జిల్లాస్థాయి అధికారులు గురుకులాలను పర్యవేక్షిస్తున్నారు. ముందు చూపు లేక సరైన దృష్టి పెట్టక ఫుట్ పాయిజన్ సమస్యలు ఏర్పడినాయి ఇప్పుడు హుటాహుటిన వెళ్లి అన్ని గురుకులాలను గాలికి వదలడం పల్లి అయినది తక్షణమే ప్రభుత్వ విద్యాలయాల గురుకులాల సమస్యలను పరిష్కరించాలి విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి.ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్. సాయి. ప్రశాంతి. వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

- సీఎం డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం




**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్ మాట్లాడుతూ అందరూ ఆశ్చర్యపోయేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ స్కూల్స్ ఉండబోతున్నాయన్నారు. ప్రపంచంతో పోటీ పడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తయారు చేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగానే మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 20 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత పాలనలో మేడ్చల్ నియోజకవర్గాన్ని ఈ ప్రాంతములో ఒక దుర్మార్గుడు భ్రష్టు పట్టించాడని అభివృద్ధి మరిచి దోచుకోవాడంపైనే దృష్టి పెట్టాడని ఎమ్మెల్యే మల్లారెడ్డి పై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జవహర్‌నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మల్లె పూల శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా బద్రు నాయక్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తా బద్రు నాయక్ అధ్యక్షులుగా గూగుల్ బద్రు నాయక్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా శనివారం హైదరాబాద్ లో ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు సభావాత్ శ్రీను నాయక్ నియామక పత్రాన్ని అందించారు. జిల్లాలో పూర్తి స్థాయి మండల కమిటీ నిర్మించాలని ఆదేశించారు . నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా అధ్యక్షులు సభావాత్ శ్రీను నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి నాయకుడు ఆంగోత్ నగేష్ మరియు సేవాలాల్ సేన ఇంచార్జ్ గోపి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

# జీవితంలో విజయం సాధించాలంటే మెరుగైన విద్య అవసరం.

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),నవంబర్ 30,** ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగి విజయం సాధించాలంటే మెరుగైన విద్య అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం రుద్రంపూర్ గవర్నమెంట్ హై స్కూల్ లో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొని మాట్లాడుతూ విద్య ఆత్మ విశ్వాసాన్ని పెంచుతుందని చదువుతోనే సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని, అసమానతలను విడనాడి అన్ని వర్గాల వారికి విద్యా, ఉద్యోగ, తదితర రంగాలలో మెరుగైన అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక ప్రగతి సాధ్యపడుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల నుండి చెకుముకి ఇతర అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులని న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, పాఠశాల హెడ్ మాస్టర్ బాలాజీ , టూ టౌన్ ఎస్ఐ షాహినా, అసిస్టెంట్ కౌన్సిల్స్ నాగ స్రవంతి, జ్యోతి విశ్వకర్మ న్యాయవాది, మెందు రాజమల్లు ఉపాధ్యాయులు, కానిస్టేబుల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు పండుగ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,** టేకులపల్లి మండలం కోయగూడెం రైతు వేదికలో నిర్వహించిన రైతు పండుగ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడాది ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు రైతులకు అందించిన సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు..

# విలేఖరిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు ప్రతిభ రెడ్డి



**సి కే న్యూస్ :**ఖమ్మం జిల్లా కేంద్రం సి కె న్యూస్ ఛానల్ నిర్వహకులు భూక్య ఉపేందర్ కు శాస్త్ర చికిత్స అయిన విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రతిభ రెడ్డి వారి ఇంటి వద్దకు వచ్చి పరామర్శించి తనవంతు సహాయ సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రతిభ రెడ్డి మాట్లాడుతూ త్వరగా కొలుకొని మళ్ళీ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలు భద్రరావు మృతి.

**నివాళులర్పించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,**సుజాతనగర్ మండలం లోని నాయకులగూడెం కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలు భద్రరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిబద్ధత కలిగిన భద్రరావు మృతి పార్టీకి తీరని లోటని, పార్టీకి ఎన్నో ఏళ్లుగా ఆయన నిస్వార్థ సేవలందించారన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు,వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మండే శ్రీను, లింగా నాయక్, రవీందర్ మరియు జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు భద్రరావు కు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి.



- రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం చేతుల మీదుగా
- డిసెంబర్ 4న పెద్దపల్లి సభలో 593 మందికి
- ఉద్యోగ నియామక పత్రాలు అందజేత.
- సింగరేణి చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 30,**రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలను సింగరేణిలో ఘనంగా నిర్వహించాలని, దీనికోసం అన్ని ఏరియాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సింగరేణి చైర్మెన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశించారు. శనివారం ఆయన ప్రజా విజయోత్సవాల నిర్వహణపై ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా డిసెంబర్ 4వ తేదీన పెద్దపల్లిలో నిర్వహించే యువశక్తి సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్య మంత్రివర్యులు 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తున్నారని, వీటిలో సింగరేణి సంస్థలో ఇటీవల కొత్తగా ఉద్యోగాలు పొందిన 593 మందికి కూడా ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. దీనికోసం తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక కొత్త పథకాలను, కార్యక్రమాలను ప్రారంభించు కోవడం జరిగిందన్నారు.

ఏడాది కాలంలో 2,165 కొత్త ఉద్యోగాలను కల్పించడం జరిగిందని, చరిత్రలో అత్యధికంగా 33% లాభాల వాటా బోనస్ ను కార్మికులకు పంపిణీ చేయడం జరిగిందని, ఒక్కొక్కరికి రూ.1,90,000 వరకు లాభాల వాటా అందిందని పేర్కొన్నారు. అలాగే తొలిసారిగా కాంట్రాక్టు కార్మికులకు కూడా 5వేల రూపాయల లాభాల వాటా పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత ఏడాది పాలనలో సింగరేణి సంస్థలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

అలాగే దీపావళి బోనస్ (పి.ఎల్.ఆర్.ఎస్) ఒక్కొక్కరికి రూ.93,750 చెల్లించడం జరిగిందని, ఇది అంతకుముందు ఏడాది కన్నా 50 కోట్లు అధికమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త గనులను పొందడం కోసం ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గ బ్లాక్ కోసం స్వయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆ రాష్ట్రానికి వెళ్లి సంబధిత అనుమతులు సాధించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థ మాత్రమే చేపట్టే విధంగా ప్రత్యేక చొరవ చూపించడం జరుగుతోందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇంకా మరెన్నో కొత్త కార్యక్రమాలను కూడా త్వరలో చేపట్టనున్నామని వివరించారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, శాఖల్లో కూడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్ డి ఎం సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 107.32 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- గ్రామీణ ప్రాంతంలో 108.36 శాతం
- పట్టణ ప్రాంతంలో 104.26 శాతం
- సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**ఖమ్మం జిల్లాలో శుక్రవారం తో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిందని, జిల్లాలో 107.32 శాతం సర్వే జరిపినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.


గ్రామీణ ప్రాంతంలో 3 లక్షల 51 వేల 238 ఇళ్లకు గాను 3 లక్షల 80 వేల 616 ఇళ్లు సర్వే చేసి 108.36 శాతం పూర్తి చేసినట్లు, అలాగే పట్టణ ప్రాంతలో ఒక లక్ష 20 వేల 231 ఇళ్లకు గాను ఒక లక్ష 25 వేల 354 ఇళ్లు సర్వే చేసి 104.26 శాతం సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు.

ఖమ్మం జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కలిపి 4 లక్షల 71 వేల 469 హౌస్ లిస్టింగ్ చేసి మొత్తం 5 లక్షల 5 వేల 970 ఇండ్ల సర్వే చేసి 107.32 శాతం సర్వే పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియ జరుగుతున్నట్లు, జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 70 శాతం వరకు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందని అన్నారు. సర్వే చేసిన ఎన్యుమరేటర్ల ఆధ్వర్యంలో డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని, సర్వే చేసిన ఎన్యుమరేటర్ పక్కన ఉండి ఆ వివరాలను ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ ఆపరేటర్ చే నమోదు చేయిస్తున్నారని, ఎటువంటి పొరపాట్లు లేకుండా డేటా ఎంట్రీ ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు

**మావోయిస్టులకు ఆదివాసుల ప్రాణాలు అంటే లెక్క లేదా..?**



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్**

ములుగు ఏజెన్సీలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన కరపత్రాల కలకలం రేపుతుంది. ఇటీవల ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఉయిక రమేష్, ఉయిక అర్జున్ లను ఇన్ఫార్మర్ నెపంతో గొడ్డలితో నరికి చంపిన మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసి ఐక్యవేదిక ములుగు జిల్లా పేరిట కరపత్రాలు వాజేడు మండలం చెరుకూరు, ధర్మవరం గ్రామాలలో రోడ్లపై వెలిశాయి.

మావోయిస్టులకు ఆదివాసీల ప్రాణాలు అంటే లెక్క లేదా అమాయక ఆదివాసీలను భయపెట్టి సరుకులు సామాగ్రి వారితో తెప్పించుకుంటూ తిరిగి ఆదివాసి ప్రాణాలను ఇస్తున్నారని కరపత్రాలలో పేర్కొన్నారు.

అమాయక గిరిజనుల ను బలి తీసుకోవడమేనా మీ ఉద్యమం గిరిజన బిడ్డలారా ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దు మావోయిస్టులకు సహకరించవద్దు ఆదివాసి బిడ్డలందరం కలిసికట్టుగా ఉంటూ మావోయి కుట్రలను తిప్పి కొడదాం అని కరపత్రాలలో పొందుపరిచారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన రాచకొండ డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**

రాచకొండ సీపీ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్ఐ ఎన్.పోచయ్య, సీసీఆర్బీ ఎస్ఐ ఎం. ప్రభులింగం, సీసీఎస్ ఎల్.బి నగర్ ఏఎస్ఐ ఆర్.భరత్ రెడ్డి, భువనగిరి హెడ్ క్వార్టర్స్ హెడ్ కానిస్టేబుల్, %వీఎ%. సాదిక్ అలీలను డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు గారు నేరేడ్ మెట్ లోని కమీషనర్ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి గారు మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమములో సీఏవో అకౌంట్స్ శ్రీమతి సుగుణ, సీఏవో అడ్మిన్ పుష్ప రాజ్, ఏసీపీ సీసీఆర్బీ రమేష్, ఎస్టేట్ ఆఫీసర్ నాయుడు, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్.భద్రారెడ్డి, జి.కృష్ణారెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మే నా ధైర్యం.. సినిమాలు వదిలి వెళ్లాలని అనిపించింది : కృతి సనన్



మహేష్ 1 నేనొక్కడినే సినిమాతో తెరంగేట్రం చేసిన కృతి సనన్ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోయినా నాగ చైతన్యతో దోచెయ్ చేసింది అది కూడా ఫ్లాప్ అవడంతో బాలీవుడ్ చెక్కేసింది. స్వతహాగా మోడల్ అవడంతో బాలీవుడ్ లో అవకాశాలు అందుకున్న అమ్మడు అక్కడ కెరీర్ మొదట్లో చాలా అవమానాలు అందుకుంది. కృతి చేసిన సినిమాలు మొదట్లో అంతగా ఆడకపోయే సరికి ఆమెను ఐరన్ లెగ్ అనేశారు. కానీ అమ్మడు తనకు వచ్చిన ఛాన్స్ ని చేస్తూ కెరీర్ బిల్డ్ చేసుకుంది. ఇప్పుడు బాలీవుడ్ లో మోస్ట్ క్రేజియస్ట్ హీరోయిన్ గా ఛాన్సులు అందుకుంటుంది.

ఎలాంటి సినిమా నేపథ్యం లేని కృతి సనన్ హీరోయిన్ గా ఈ రేంజ్ కి రావడానికి బాగా కష్టపడింది. కెరీర్ మొదట్లో కొన్ని ఇబ్బందులు ఎదురవగా ఇండస్ట్రీ వదిలి వెళ్దామని కూడా కృతి సనన్ అనుకుందట కానీ తమ మదర్ ప్రోత్సహించడం వల్ల ఇక్కడ ఉన్నానని చెప్పుకొచ్చింది. తన తల్లి చెప్పిన మాటలే తనని ఆపి ఇప్పుడు ఈ స్థాయికి చేరేలా చేశాయని అన్నారు కృతి సనన్. ఆమే తన ధైర్యం స్పూర్తి అంటూ చెప్పుకొచ్చారు. ఫాదర్ సి.ఏ.. అమ్మ ఢిల్లీ యూనివర్సిటీలో ఫిజిక్స్ ప్రొఫెసర్. తమ ఫ్యామిలీలో మొదటి ఎంప్లాయ్ అమ్మే.. అందుకే అమ్మమ్మ తరపున బంధువులు అంతా కూడా అమ్మని ఆదర్శంగా తీసుకుంటారు. చిన్నప్పటి నుంచి కూడా ఏం చదువుకున్నా పర్వాలేదు కానీ ఉద్యోగం లేదా వ్యాపారం ఏదో ఒకటి చేయాలని చెప్పారు. ప్రతి స్త్రీకి ఆర్థిక స్వాత్రంత్యం ఉండాలని అమ్మ తనకు చెప్పిందని అన్నారు కృతి సనన్. హీరోయిన్ గా చేస్తే పెళ్లి చేసుకోరు.. జీవితాంతం ఒంటరిగా ఉండాలని అన్నారు. కానీ ఆ టైం లో అమ్మ ధైర్యం చెప్పింది. చదువుకుంటూ మోడలింగ్ చేశా.. అలా యాడ్స్ లో నటించే అవకాశం వచ్చింది. బీటెక్ తర్వాత ఢిల్లీ నుంచి ముంబై వెళ్లాను.. అక్కడ తెలిసిన వారు ఎవరు లేక ఒంటరిగా ఫీలయ్యా రెండేళ్ల పాటు అలానే ప్రయత్నాలు చేశానని తన విషయాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు కృతి సనన్. అంత హార్డ్ వర్క్ చేసింది కాబట్టే ఇప్పుడు ఈ స్థానంలో ఉంది. ప్రభాస్ ఆదిపురుష్ సినిమాలో సీత పాత్రలో మరోసారి ప్రేక్షకులను అలరించనుంది కృతి సనన్. సీత పాత్రకు ముందు ఎవరెవరినో అనుకోగా ఫైనల్ గా కృతి సనన్ కి ఆ ఛాన్స్ దక్కింది. ప్రభాస్ సరసన ఆమె నటించడం లక్కీగా భావిస్తుంది కృతి.

## తేజస్వి మదివాడ యొక్క నక్షత్ర క్లిక్‌లు



## ఎల్లో బికినీలో రకుల్ ప్రీత్ విపరీతమైన పోజులు ఇచ్చింది



# 40 ఏళ్లు దాటినా ఆ బ్యూటీ ఏమాత్రం తగ్గడం లేదుగా!



టాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో త్రిషా కృష్ణన్ ఒకరు. గత రెండున్నర దశాబ్దాలుగా సినీ అభిమానులను అలరిస్తున్న ఈ సీనియర్ బ్యూటీ.. 40 ఏళ్లు దాటినా ఇప్పటికీ మెయిన్ హీరోయిన్ గా అవకాశాలు అందుకుంటోంది. ఈ ఏడాది 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాలో గెస్ట్ అప్పీరియన్స్ ఇచ్చిన త్రిష.. 'బృంద' అనే వెబ్ సిరీస్ తో ఓటీటీలో ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం ఆమె చేతిలో అర డజనుకు పైగానే ప్రాజెక్ట్స్ ఉన్నాయి. అవన్నీ కూడా స్టార్ హీరోలతో చేస్తున్న భారీ సినిమాలే కావడం విశేషం.

మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న 'విశ్వంభర' సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. 8 ఏళ్ల తర్వాత ఆమె తెలుగులో చేస్తున్న సినిమా ఇది. వశిష్ట మల్లిడి దర్శకత్వం వహిస్తున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ కానుంది. 2006లో చిరు, త్రిష కలిసి 'స్టాలిన్' అనే సినిమా చేశారు. ఆ తర్వాత 'ఆచార్య' చేయాల్సింది కానీ, తెలియని కారణాలతో ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంది. దాదాపు 18 ఏళ్ల తర్వాత మళ్ళీ ఇప్పుడు 'విశ్వంభర' కోసం వీరిద్దరూ జోడీ కట్టడంతో ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.తమిళ హీరో అజిత్ కుమార్ తో బ్యాక్ టూ బ్యాక్ రెండు సినిమాలు చేస్తోంది త్రిష. మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న 'విదాముయార్చి' మూవీలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇందులో ఆమె పాత్రకు ప్రాముఖ్యత ఉన్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమా వచ్చే సంక్రాంతికి రిలీజ్ కానుంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో అజిత్ నటిస్తున్న 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలోనూ త్రిష కథానాయిక పాత్ర పోషిస్తోంది. గతంలో వీరిద్దరూ కలిసి జీ, పూర్తా మార్కెట్, ఎంతవాడు గానీ, గ్యాంబ్లర్ వంటి చిత్రాల్లో నటించారు.యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ – లెజెండరీ దర్శకుడు మణిరత్నం కాంబోలో రూపొందే 'థగ్ లైఫ్' చిత్రంలో త్రిష కృష్ణన్ కీలక పాత్ర పోషిస్తోంది. కమల్, త్రిష గతంలో 'మన్మథ బాణం', 'చీకటి రాజ్యం' సినిమాలలో నటించిన సంగతి తెలిసిందే. మణిరత్నం డైరెక్షన్ లో 'యువ', 'పొన్నియన్ సెల్వన్' 1 %౦% 2 చిత్రాలలో త్రిష నటించింది. ఇక తమిళ్ లో రీసెంట్ గా మరో ప్రాజెక్ట్ సైన్ చేసిన ఈ భామ.. మలయాళంలో 'రామ్', 'ఐడెంటిటీ' వంటి రెండు చిత్రాలు చేస్తోంది.

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ హీరోగా జీతూ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'రామ్' మూవీలో త్రిష డాక్టర్గా నటిస్తోంది. గత నాలుగేళ్లుగా నిర్మాణం జరుపుకుంటున్న ఈ సినిమా విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. టొవినో థామస్ హీరోగా నటిస్తున్న 'ఐడెంటిటీ' అనే చిత్రంలో త్రిష కీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో మమతా మోహన్ దాస్, మడోన్నా సెబాస్టియన్ కూడా ఉన్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా విడుదల కానుంది.

సూర్య హీరోగా ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కనున్న '%ూబజీఃఋుు% 45' సినిమా కోసం త్రిష ని తీసుకున్నట్లు తెలుస్తోంది. సూర్య హీరోగా నటించిన 'మౌనం పేసియాదే' మూవీతోనే త్రిష హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత వీరిద్దరూ కలిసి 'ఆరు' సినిమా చేశారు. 'యువ' మూవీలో నటించారు కానీ, జోడీగా నటించలేదు. మళ్ళీ రెండు దశాబ్దాల తర్వాత సూర్యతో జట్టు కడుతోంది.ఇలా త్రిష లైనప్ లో 7 సినిమాలు ఉన్నాయి. నాలుగైదు చిత్రాలైనా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. వీటిల్లో కొన్ని మూవీస్ హిట్టయినా ఇంకొన్నేళ్లు ఆమె హవా ఇలానే కంటిన్యూ అవుతుంది. మామూలుగా 40 ఏళ్లు దాటితే ఏ హీరోయిన్ క్రేజ్ అయినా తగ్గిపోతుంది. కానీ త్రిష కృష్ణన్ విషయంలో రివర్స్ జరుగుతుంది. ఏజ్ పెరిగే కొద్దీ ఆమె క్రేజ్ పెరుగుతోంది. మరి రానున్న రోజుల్లో ఎలాంటి ఆఫర్స్ వస్తాయో, కెరీర్ ఎలా ముందుకు సాగుతుందో చూడాలి.